Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

epaper.telanganaveena.com 27 సోమవారం జనవరి 2025 సంపుటి :2 సంచిక: 124 హైదరాబాద్ పేజీలు: 8 రూ.3/-




## మండలానికి ఒక గ్రామంలోనే ఓట్లడిగారా?

### భట్టి విక్రమార్కపై కేటీఆర్ ఫైర్

**జనవరి-26తెలంగాణ వీణ**



డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. రేషన్ కార్డు రైతు భరోసా, ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు పథకాలను మండలానికి ఒక గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని నాలుగు పథకాలను అమలు చేస్తామని భట్టి చేసిన వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలానికి ఒక గ్రామంలోనే మీ కాంగ్రెస్ మ్యానిఫెస్టో పంచారా అని నిలదీశారు. మండలానికి ఒక గ్రామంలోనే మీ గ్యారెంటీ కార్డులు ఇచ్చారా ? మండలానికి ఒక గ్రామంలోనే మీ ఎన్నికల ప్రచారం చేశారా ? మండలానికి ఒక గ్రామంలోనే ప్రజలను ఓట్లేయమని అడిగారా ? మండలానికి ఒక గ్రామంలోనే ఓట్లు వేస్తే అధికారంలోకి వచ్చారా అని భట్టి విక్రమార్కను కేటీఆర్ ప్రశ్నించారు. నాడు "అందరికీ అన్నీ.." అని.. నేడు "కొందరికే కొన్ని.." పేరిట మభ్యపెడితే నాలుగు కోట్ల తెలంగాణ మీ నయవంచనను క్షమించదని హెచ్చరించారు. ఎన్నికలప్పుడు.. రాష్ట్రంలోని ప్రతి మండలం.. ప్రతి గ్రామంలోని.. ప్రతి ఇంటా.. అబద్ధపు హామీలను ఊదరగొట్టి.. "వన్ ఇయర్" తరువాత "వన్ విలేజ్" అనడం ప్రజలకు వెన్నుపోటు పొడవడమే అని మండిపడ్డారు. ప్రతిపక్షంగా ఇంకో నాలుగేళ్లు.. ఓపిక పట్టడానికి మేము సిద్ధం కానీ ఏరు దాటక తెప్ప తగలేసే మీ ఏడాది దగా పాలన చూసిన తరువాత ఆగడానికి ప్రజలు మాత్రం సిద్ధంగా లేరని కేటీఆర్ అన్నారు. పథకాలు రాని గ్రామాల్లో.. రేపటి నుంచి ప్రజా రణరంగమే అని హెచ్చరించారు. గుర్తుపెట్టుకోవాలని భట్టి విక్రమార్కకు వార్నింగ్ ఇచ్చారు.

## హుస్సేన్ సాగర్ లో అగ్నిప్రమాదం

2లో

### భారత మాతకు మహా హారతి కార్యక్రమంలో అపశ్రుతి బాణసంచా పేలడంతో పడవలకు మంటలు ముగ్గురికి గాయాలు





**జనవరి-26తెలంగాణ వీణ**

ఢిల్లీలో గణతంత్ర దినోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. మొత్తం 31 శకటాలను ప్రదర్శించనున్నారు. ఈసారి రిపబ్లిక్ డే పరేడ్‌లో సైన్యం హైలైట్‌గా నిలవనుంది. ఇందుకోసం త్రివిధ దళాలు కలిపి ఒకే శకటాన్ని ప్రదర్శించనున్నారు. అంతేకాకుండా సైనిక శక్తిని చాటేలా ఈ 76వ గణతంత్ర దినోత్సవాలను కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తోంది. ఈసారి ప్రత్యేక అతిథిగా ఇండోనేషియా అధ్యక్షుడు హాజరయ్యారు. దేశవ్యాప్తంగా ప్రస్తుతం 76వ గణతంత్ర దినోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఇక దేశ రాజధాని ఢిల్లీలోని కర్తవ్యపథ్‌లో రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈసారి రిపబ్లిక్ డే పరేడ్‌లో త్రివిధ దళాలు కలిసి.. ఒక శకటాన్ని తీసుకురావడం ప్రత్యేకంగా మారింది. మరోవైపు.. ఈసారి రిపబ్లిక్ డే పరేడ్‌లో మొత్తం 31 శకటాలు ప్రదర్శించనున్నారు. దేశ సాంస్కృతిక వారసత్వ వైభవాన్ని, సైనిక శక్తి సామర్థ్యాలను చాటేలా ఈ 76వ గణతంత్ర దినోత్సవాలను కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తోంది. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు పూర్తి కావడంతో ఈసారి గణతంత్ర దినోత్సవానికి మరింత ప్రాధాన్యం ఉంది. ఇక ఈసారి రిపబ్లిక్ డే వేడుకలకు ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంతో హాజరయ్యారు. 'స్వర్ణిమ్ భారత్, విరాసత్ ఔర్ వికాస్' అనే థీమ్‌తో ఈ 76వ రిపబ్లిక్ డే పరేడ్‌లో పాల్గొనే శకటాలకు రూపకల్పన చేశారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము సైనిక బలగాల గౌరవ వందనాన్ని స్వీకరించనున్నారు. ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్ త్రివిధ దళాలు కలిపి సంయుక్తంగా ఈ రిపబ్లిక్ డే పరేడ్‌లో ఒక శకటాన్ని తీసుకురావడం ఈసారి ప్రత్యేకత అని కేంద్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. భూమిపై, ఆకాశంలో, సముద్రంలో జరిగే యుద్ధాలకు సంబంధించిన దృశ్యాలను చూపించేలా ఉన్న ఈ శకటం పరేడ్‌లోనే హైలైట్‌గా నిలుస్తుందని చెబుతున్నారు. మరోవైపు.. భారత సైనిక సత్తా ఈసారి గణతంత్ర దినోత్సవాల్లో ప్రదర్శింపజేయనున్నారు. అత్యాధునిక బ్రహ్మోస్ క్షిపణి, పినాకా రాకెట్ లాంచర్, భూమిపై నుంచి ఆకాశంలోకి ప్రయోగించే ఆకాశ్ క్షిపణులు, యుద్ధ ట్యాంకులను ఈ రిపబ్లిక్ డే పరేడ్‌లో కనువిందు చేయనున్నాయి. ఇక డీఆర్‌డీఓ రూపొందించిన క్షిపణి ప్రళయ్.. తొలిసారి అందరికీ దర్శనం కల్పించనున్నారు. మరోవైపు.. వివిధ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు రూపొందించిన 16 శకటాలు.. కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖలకు చెందిన మరో 15 శకటాలు కలిపి మొత్తంగా 31 శకటాలు.. గణతంత్ర దినోత్సవ కవాతులో ఆకర్షణగా నిలవనున్నాయి.

### భారత్‌కు అమెరికా గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు

భారత 76వ రిపబ్లిక్ వేడుకల సందర్భంగా దేశ ప్రజలకు అమెరికా శుభాకాంక్షలు చెప్పింది. రెండు దేశాల మధ్య సంబంధాల బలోపేతానికి సహకారం అందిస్తామని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రపంచంలోని అతిపెద్ద ప్రజాస్వామ్య పునాదిగా భారత రాజ్యాంగం గుర్తింపు పొందడాన్ని తాము విశ్వసిస్తామని తెలిపారు. భారత్-అమెరికా ప్రజల మధ్య శాశ్వతమైన స్నేహం, సహకారం మన ఆర్థిక సంబంధాలు మరింత ముందుకు వెళ్తాయని పేర్కొన్నారు. అంతరిక్ష పరిశోధనలతో పాటు ద్వైపాక్షిక సంబంధాల బలోపేతం కోసం ఎదురుచూస్తున్నామని మార్కో రూబియో తెలిపారు.




పరేడ్ గ్రౌండ్‌లో అమర జవాన్ల స్థూపానికి సీఎం రేవంత్ నివాళి

**జనవరి-26తెలంగాణ వీణ**

దేశవ్యాప్తంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. దేశ రాజధాని ఢిల్లీ సహా అన్నీ రాష్ట్రాల్లోనూ రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో తెలం గాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ జాతీయ జెండా ఎగురవేసి పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్య క్రమంలో సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సహా పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. అనంతరం ప్రసంగించిన గవర్నర్.. తెలంగాణలోని ప్రజా ప్రభుత్వంపై ప్రశంసల వర్షం కురిపించారు. ప్రజా ప్రభుత్వం సంక్షేమానికి, సంస్కృతికి పెద్దపీట వేస్తోందని వ్యాఖ్యానించారు. అందెశ్రీ రాసిన జయజయహే గీతాన్ని తెలంగాణ రాష్ట్ర గీతంగా ప్రకటించినట్లు చెప్పారు. వ్యవసాయాన్ని రాష్ట్ర ఆర్థిక రంగానికి వెన్నముకగా మార్చి.. ప్రభుత్వం ఏర్పాటైన అనతి కాలంలోనే 25 లక్షల మందికిపైగా రైతుల రుణాలు మాఫీ చేసినట్లు వెల్లడించారు. ప్రజా ప్రభుత్వం రైతులకు రైతుభరోసా అందిస్తోందని.. వ్యవసాయకూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వబోతున్నట్లు పేర్కొన్నారు. సన్నరకం బియ్యానికి రూ.500 బోనస్ అందించినట్లు తెలిపారు. ఉచితబస్సు రవాణాతో మహిళలకు రూ.4,500 కోట్లు ఆదా అయిందని.. గృహజ్యోతి పథకాన్ని 50 లక్షల పేద కుటుంబాలకు అందిస్తున్నట్లు చెప్పారు. యువత సాధికారత కోసం కొత్తగా యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీ ఏర్పాటు చేయబోతున్నట్లు వెల్లడించారు.అంతకు ముందు సీఎం రేవంత్ రెడ్డి పరేడ్ గ్రౌండ్‌లోని సైనికుల స్మారక స్థూపం వద్ద నివాళు లర్పించారు. సైనికుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు. ట్విట్టర్ వేదికగా.. తెలంగాణ ప్రజలకు గణతంత్ర దినోత్స వేడుకల శుభాకాంక్షలు తెలిపారు. 75 ఏళ్ల మన గణతంత్ర ప్రస్థానం.. ప్రపంచ ప్రజాస్వామ్యానికి ఆదర్శమని అన్నారు. స్వాతంత్ర్య ఫలాలు ప్రతి గడపకూ చేరాలి: మాజీ సీఎం కేసీఆర్తెలంగాణ ప్రజలకు మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రిపబ్లిక్ డే శుభాకాంక్షలు తెలిపారు. వెలకట్టలేని త్యాగాలతో సాధించుకున్న స్వేచ్ఛా స్వాతంత్ర్య ఫలాలు.. దేశంలోని ప్రతి గడపకూ చేరిన నాడే రాజ్యాంగ నిర్మాతల ఆశయాలను నెరవేర్చిన వారవుతామని ఓ ప్రకటనలో తెలిపారు. 'ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి ఆదర్శవంతమైన రాజ్యాంగాన్ని అందించిన రాజ్యాంగ నిర్మాతలకు ధన్యవాదాలు. రాజ్యాంగం అందించిన స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, లౌకికవాద మౌలిక విలువలను అనుసరిస్తూ, స్ఫూర్తిని కొనసాగించేందుకు ప్రతి ఒక్కరూ ప్రతినబూనుదాం.' అని కేసీఆర్ పిలుపునిచ్చారు. ఇక తెలంగాణ భవన్‌లో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ సీనియర్ నేత మధుసూదనాచారి పతాకవిష్కరణ చేశారు.




## ఏపీలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు ..


విజయవాడలో జాతీయ జెండా ఎగురవేసిన గవర్నర్ అబ్దుల్ నజీర్

రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

విజయవాడ మున్సిపల్ గ్రౌండ్ లో జాతీయ జెండా ఎగురవేసిన గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్

గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

**జనవరి-26తెలంగాణ వీణ**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. వాడ వాడలా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యాసంస్థల్లో జాతీయ జెండాలను ఎగురవేశారు. విజయవాడలోని ఇందిరా గాంధీ మున్సిపల్ మైదానంలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. కార్యక్రమంలో సీఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ .. రాష్ట్ర ప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్నారన్నారు. ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే దిశగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. గత ప్రభుత్వం భారీ అప్పులు చేసి సమస్యలు సృష్టించిందన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కు కేంద్రం నుంచి ప్రత్యేక ప్యాకేజీ వచ్చేలా ఈ ప్రభుత్వం కృషి చేసిందన్నారు. స్వర్ణాంధ్ర విజన్ దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని అన్నారు. ప్రజలకు ఆరోగ్యం, ఐశ్వర్యం, ఆనందం కలగాలనేదే తమ నినాదమని పేర్కొన్నారు. ప్రభుత్వ పది సూత్రాల అమలు ద్వారా అనుకున్న లక్ష్యాలు సాధిస్తామని ఆయన వివరించారు.

మొదటి పేజీ తరువాయి

# రాజ్యాంగ పరిరక్షణ,ప్రజల స్వేచ్ఛ,సమానత్వం, హక్కుల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి.

**సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి**

**సీపీఐ కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేసిన మర్రి వెంకటస్వామి**

**కరీంనగర్ తెలంగాణ వీణ**

భారతదేశ రాజ్యాంగ పరిరక్షణ కోసం, దేశంలోని ప్రజలందరూ స్వేచ్ఛ, సమానత్వం,పౌర హక్కుల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి పిలుపునిచ్చారు.

76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సిపిఐ జిల్లా కార్యాలయం బద్దం ఎల్లారెడ్డి భవన్ వద్ద ఏర్పాటుచేసిన జాతీయ పతాకాన్ని మర్రి వెంకటస్వామి ఎగురవేశారు. ఈ సందర్భంగా వెంకటస్వామి మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అనేక దేశాలు తిరిగి ఆయా దేశాల్లోని పరిస్థితులన్నింటిని అధ్యయనం చేసి రాజ్యాంగ రూపకల్పన చేశాడని, రాజ్యాంగ రచన కమిటీ చైర్మన్ గా ఎంతో కష్టపడి దేశంలోని అన్ని వర్గాల,కులాల,మతాల, ప్రాంతాల పరిస్థితులను అవగతం చేసుకొని, స్వేచ్ఛ, స్వాతంత్ర్యం,లౌకిక వాదం, సార్వభౌమాధికారం,ఆదేశిక సూత్రాలు,ప్రాథమిక హక్కులు కల్పించాలనే గొప్ప సంకల్పంతో ప్రపంచంలో ఏ దేశంలో లేనటువంటి రాజ్యాంగాన్ని భారతదేశానికి అందించిన గొప్ప మహనీయుడు అంబేద్కర్ అని, 1950 జనవరి 26వ తేదీన దేశంలో రాజ్యాంగం అమలులోకి వచ్చిందని,అప్పటి నుండి 76 సంవత్సరాలుగా దేశాన్ని పరిపాలిస్తున్న పాలకులు భారత రాజ్యాంగానికి లోబడి పాలన కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు.

బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత భారత రాజ్యాంగాన్ని మార్చాలని కుట్ర పన్నుతున్నట్లు ఉందని, హిందూ రాజ్యాంగా మార్చే ఆలోచనతో పరిపాలన కొనసాగిస్తూ, కులాల మధ్య, మతాల మధ్య వైశమ్యాలు సృష్టించే విధంగా ఉందని, రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత దేశ పౌరులందరికీ ఉందని అందుకోసం ప్రతి ఒక్కరు సిద్ధం కావాలని వెంకటస్వామి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి,నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు కటికరెడ్డి బుచ్చన్న యాదవ్, పైడిపల్లి రాజు,కిన్నెర మల్లవ్వ, బోనగిరి మహేందర్,కంది రవీందర్,బూడిద సదాశివ,నాయకులు కొట్టె అంజలి, చెంచల మురళి,నాయిని సురేష్,సంతోష్ చారి, గోపి,మహేందర్ రెడ్డి,వెంకట్రాములు,సాంబయ్య, ప్రకాష్, వినయ్ తదితరులు పాల్గొన్నారు



# హుస్సేన్ సాగర్ లో అగ్నిప్రమాదం

**భారత మాతకు మహా హారతి కార్యక్రమంలో అపశ్రుతి**

**బాణసంచా పేలడంతో పడవలకు మంటలు**

**ముగ్గురికి గాయాలు**

హైదరాబాదులోని హుస్సేన్ సాగర్ లో అగ్నిప్రమాదం సంభవించింది. బాణసంచా పేలడంతో రెండు పడవల్లో మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో ముగ్గురికి గాయాలయ్యాయి. నలుగురు సురక్షితంగా బయటపడ్డారు. ఇవాళ రిపబ్లిక్ డే సందర్భంగా భారత మాతకు మహా హారతి పేరిట హుస్సేన్ సాగర్ లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో పాటు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, ఇతర ప్రముఖులు కూడా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా... హుస్సేన్ సాగర్ మధ్యలో నీటి మీద బాణసంచాతో ఓ ప్రదర్శన నిర్వహించాలని భావించారు. రెండు బోట్లలో పెద్ద ఎత్తున బాణసంచా ఉంచి హుస్సేన్ సాగర్ మధ్యకు తరలించారు. అయితే, బాణసంచా కాల్చే సమయంలో అగ్నిప్రమాదం జరిగింది. రెండు పడవలు మంటల్లో చిక్కుకున్నాయి. ఆ సమయంలో పడవల్లో ఏడుగురు ఉన్నారు. రెండు పడవల్లో ఒక బోటు పూర్తిగా దగ్ధమైనట్టు తెలుస్తోంది.

# హనుమాన్ నగర్ లో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా జనవరి-26తెలంగాణ వీణ**

సుల్తానాబాద్ మున్సిపల్ పరిధి పూసాల హనుమాన్ నగర్ లో డెబ్బై ఆరవ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను మత్స్య పారిశ్రామిక సహకార సంఘం డైరెక్టర్ ఉస్తెం లక్ష్మీనారాయణ జాతీయ జెండాను ఎగురవేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతోమంది త్యాగాల ఫలితంగా దేశానికి స్వాతంత్రం వచ్చిందని, అనంతరం రాజ్యాంగాన్ని అమల్లోకి తెచ్చిన రోజున గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని అన్నారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన శుభదినం, భారతదేశ సర్వసత్తాక , లౌకిక ప్రజాస్వామ్యమే గణతంత్ర దినోత్సవం గా ఏర్పడిందని చెప్పారు. అనంతరం జనగణాలపన చేసిన విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు, పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం డైరెక్టర్ ఉస్తెం లక్ష్మీనారాయణ, చొప్పరి లక్ష్మీరాజం, చొప్పరి సుమన్, వైద్య శివకృష్ణ, పడాల శేఖర్, పూసాల సురేష్, చొప్పరి రాజు, ఆగండ్ల శంకర్ యాదవ్, వైద్య లక్ష్మణ్, వల్స రాజమౌళి, పూసాల శంకర్, పాఠశాల హెడ్మాస్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు , వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**వేములవాడ తెలంగాణ వీణ**

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రధాన కార్యాలయం నందు వేములవాడ నృత్య కళానికేతన్ సేవా సంస్థ, జిల్లా సాంస్కృతిక కళా సంస్థల సమాఖ్య, రాజన్న సిరిసిల్ల జిల్లా ఉద్యమ కళాకారుల ఆధ్వర్యంలో భారత జాతీయ పతాక అవిష్కరణ కార్యక్రమము. ఏర్పాటు చేయనైనది. కావున కార్యవర్గ సభ్యులు,రచయితలు, కవులు, కళకా రులు, వ్యాపారులు, కళా పోషకులు, సకాలంలోపాల్గోనీ ఇట్టి కార్యక్రమన్ని విజయవంతం చేయగలని కోరుతున్నాము.

కళా సేవలో కళాతపస్వి యెల్ల పోశెట్టి.. రాష్ట్ర కన్వీనర్ కళాకారుల విభాగం. బొడ్డు రాములు ఉత్తర తెలంగాణ ఉద్యమ కళాకారుల విభాగం కోఆర్డినేటర్.శ్రావణపల్లి శ్రీనివాస్ జిల్లా అధ్యక్షులు సాంస్కృతిక కళా సంస్థల సమాఖ్య. వారాల దేవయ్య జిల్లా అధ్యక్షులు రాజన్న సిరిసిల్ల జిల్లా ఉద్యమ కళాకారుల విభాగం. మానువాడ లక్ష్మీనారాయణ అధ్యక్షులు వేములవాడ నృత్య కళానీ కేతన్ సేవా సంస్థ.



# 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**నిజాంపేట్ తెలంగాణ వీణ:**

నిజాంపేట్ మండల కేంద్రంలో 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా తాసిల్దార్ కార్యాలయం వద్ద %వీ=ా% కే. నాగజ్యోతి జాతీయ పథకాన్ని ఎగరవేసి జాతీయ గీతాన్ని ఆలాపించారు మరియు గ్రామ పంచాయతీ వద్ద ఆరోగ్యము ఉపకేంద్రము వద్ద, అంగన్వాడి కేంద్రం వద్ద జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎం. లక్ష్మణ్ , మాజీ సర్పంచ్ జగదీశ్వర్ చారి, మాజీ ఉపసర్పంచ్ రామ్ చంద్రావు, మాజీ వైస్ ఎంపీపీ సాయి రెడ్డి పటేల్ , మాజీ ఎంపీటీసీ లింగారెడ్డి మరియు వార్డు సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు .



# నారాయణ పాఠశాలలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**తెలంగాణ వీణ/నాచారం:**

నారాయణ పాఠశాలలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జి.యం గోపాల్ రెడ్డి, ఎజియం బాలపరమేశ్వర్ రావు, ప్రధానో పాధ్యాయులు విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి, జాతీయ జెండాను ఎగరేసి వందనం సమర్పించి గ్రణతంత్ర వేడుకలను ప్రారంభించారు. ఈ వేడుకలలో భాగంగా విద్యార్థులు గణతంత్ర దినోత్సవం గురించి ఉపన్యాసం ఇచ్చారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్నారు . ముఖ్య అతిథులు విద్యార్థులను ఉద్దేశించి బాల్యదశ నుండే విద్యార్థులు దేశభక్తిని పెంపొందించుకొని, దేశాన్ని అభివృద్ధి పరిచే బాధ్యత అలవరచుకోవాలని, నేటి బాలలే రేపటి పౌరులు అని సందేశాన్ని ఇచ్చారు.ఈ వేడుకలలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయబృదం కూడా పాల్గొన్నారు.విద్యార్థులు దేశనాయకుల వేషధారణలో వచ్చి అందరినీ ఆకట్టుకున్నారు.






# రెప రెపలాడిన ముువ్వన్నెల జెండాలు..

**వరంగల్, తెలంగాణ వీణ, జనవరి 26**

.వరంగల్ నగరంలోని వివిధ కాలనీలో, వివిధ కూడలిలో 76 వ గనతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాశిబుగ్గ లోని వినాయక పరపతి సంఘం ఆధ్వర్యంలో సంఘం సభ్యులు వేడుకలు ఘనంగా నిర్వహించారు, అధ్యక్షులు గాదం కొమురయ్య ముువ్వన్నెల జెండాని ఎగరావేశారు . అనంతరం కాలనీ వాసులకు పండ్లు, స్వీట్లు పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యక్షులు ప్రభాకర్, కార్యదర్శి మృత్యాంజయ, సహాయ కోశాధికారి సుధీర్, చందు, నీలకంఠం, కిషన్, రమేష్, నగేష్, సర్వేషం తదితరులు సభ్యులు పాల్గొన్నారు.



# మాధవ సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు...

**కరీంనగర్ తెలంగాణ వీణ**

మాధవ సేవా సమితి శాఖ ఆధ్వర్యంలో ఆదివారం రోజున కరీంనగర్ పట్టణంలోని కేశవ నిలయం ఆర్ఎస్ఎస్ సంఘ కార్యాలయంలో 76వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాధవ సేవా సమితి అధ్యక్షులు ఎల్లంకి హనుమంతరావు జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్ జిల్లా సంఘచాలకులు నిరంజనా చారి గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యత, భారత రాజ్యాంగ విశిష్టత గురించి మాట్లాడారు. ఇట్టి గణతంత్ర వేడుకల్లో ఆర్ఎస్ఎస్ కరీంనగర్ విభాగ సహ సంఘ చాలకులు డాక్టర్ చక్రవర్తి రమణాచారి, నగర సంఘ చాలకులు శ్రీనివాసరెడ్డి, విభాగ కార్యకారిణి సభ్యులు మల్లోజుల కిషన్ జి , పుర ప్రముఖులు పాల్గొన్నారు.ప్రాంత సహ వ్యవస్థ ప్రముఖ గంటా తిరుమల, ప్రాంత సొసైటీ ప్రముఖ మోహన్ రావు, విభాగ ప్రచారక్ భాను చందర్, సంయుక్త కార్యదర్శి కామారపు ప్రసాద్ ,సభ్యులు , చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు



# గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే జిఎంఆర్

**- ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు..**

**- అభివృద్ధికి చిరునామా పటాన్చెరు.**

**- అంగరంగ వైభవంగా సాంస్కృతిక కార్యక్రమాలు.**

**- సొంత నిధులచే నగదు బహుమతులు.**

**పటాన్చెరు/ జనవరి 26/ తెలంగాణ వీణ**

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. 76వ వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని పటాన్చెరు డివిజన్ పరిధిలో ఏర్పాటుచేసిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే జిఎంఆర్ పాల్గొన్నారు. జిహెచ్ఎంసి, మైత్రి మైదానం, ఎంపీడీవో, ఎమ్మార్వో, ముదిరాజ్ భవన్, పేద ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం మైత్రి మైదానంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మినీ ఇండియాగా పేరుందిన పటాన్చెరు నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందిస్తున్నామని తెలిపారు. వివిధ రాష్ట్రాల నుండి ఉపాధి కోసం వచ్చిన ప్రతి ఒక్కరిని కడుపులో పెట్టుకొని చూసుకుంటున్నామని తెలిపారు.. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ లక్ష్యాలను సాధిస్తున్నామని తెలిపారు. అనంతరం డివిజన్ పరిధిలోని వివిధ పాఠశాలల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, మార్చ్ ఫాస్ట్ అందరినీ అలరించాయి. వివిధ అంశాల్లో విజేతలుగా నిలిచిన పాఠశాలలకు ప్రథమ బహుమతి 20 వేల రూపాయలు, ద్వితీయ బహుమతి 15 వేల రూపాయలు, తృతీయ బహుమతి 10 వేల రూపాయలు, పోటీలో పాల్గొన్న ప్రతి పాఠశాలకు 5000 రూపాయల చొప్పున 2 లక్షల 90 వేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, మాజీ జెడ్పిటిసి జైపాల్, తహసిల్దార్ రంగారావు, ఎంపీడీవో యాదగిరి, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, ఎంఈఓ నాగేశ్వర్, సీఐ వినాయక్ రెడ్డి, ట్రాఫిక్ సీఐ లాలు నాయక్, మాజీ కార్పొరేటర్ సపాన దేవ్, నాదే, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, నరసింహ రెడ్డి, గూడెం మధుసూదన్ రెడ్డి, అఫ్జల్, పట్టణ పుర ప్రముఖులు, తదితరులు



తెలంగాణ వీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
8328209811


# దేశంలో బీజేపీ కాషాయి జెండాను అమలు చేయలని చూస్తుంది.

## 76వ రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు..

**తెలంగాణా వీణా హైదరాబాద్**

బీజేపీ దేశంలో కాషాయ ఎజెండా ను అమలు చేయాలని చూస్తుంది. అంబేత్కర్ రాసిన రాజ్యాంగాన్ని పక్కన పెట్టి మనువాద సిద్ధాంతాన్ని అమలు చేయాలని చూస్తుందని పి సి సి అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు.76వ రేపబ్లిక్ డే సందర్భంగా గాంధీ భవన్ లో జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన తెలంగాణ ప్రజలకు ఘన తంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఆయన మాట్లాడుతూకేంద్ర హెూమ్ శాఖ మంత్రి అమిత్ షా పార్లమెంట్ లోనే అంబెడ్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసి అవమాన పరిచారని,ఇక్కడ కేంద్ర మంత్రి బండి సంజయ్ ఇందిరమ్మ పేరు పెట్టొద్దని అంటున్నాడు.ఇవన్నీ రాజ్యాంగ విరుద్ధ కార్యక్రమాలు.అన్నారు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన అందిస్తుందన్నారు.రాష్ట్రంలో బిఆర్ఎస్ పదేళ్లు నియంత పాలన చేసింద న్నారు.ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు.. ఒక్క ఇల్లు కట్టలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏడాదిలోనే రాష్ట్రంలో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామ న్నారు.ఈ రోజు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ళు, ఇందిరమ్మ భరోసా కింద 12 వేల రూపాయలు, రైతు భరోసా కార్యక్రమాలు అమలు చేస్తున్నాం.రాజ్యాంగ బద్దంగా పాలన చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నామ న్నారు.హైదరాబాద్ మెట్రో విస్తరణ ఒక పెద్ద ముందడుగు .కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన ఎల్లప్పుడు ఉంటుందన్నారు.అందుకే జై గాంధీ, జై భీం, జై సంవిధాన్ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ చేపట్టింద న్నారు.ప్రజలంతా మద్దతు ప్రకటించాలన్నారు.టిపిసిసి వర్కింగ్ అధ్యక్షులు జగ్గారెడ్డి.ఎం పి అనిల్ యాదవ్.మాజీ ఎం.పి.హనుమంత్ రావు.చైర్మెన్ శివసేన రెడ్డి.చల్లా నర్సింహా రెడ్డి.మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ కుసుమ కుమార్ తదితరులు పాల్గొన్నారు.







# బండి సంజయ్ కి ఇందిరమ్మ చరిత్ర ఏం తెల్సు.

## మంత్రి జగ్గారెడ్డి.

**తెలంగాణా వీణా హైదరాబాద్**

మారు మూల గ్రామం వెళ్ళినా...ఇందిరమ్మ ఇల్లు..ఇందిరమ్మ ఇచ్చిన ఇంటి జాగా ఉంటుంది.ఇందిరమ్మ ప్రధానిగా ఉన్నప్పుడు మనం చిన్న పిల్లలం.ఇందిరా గాంధీ.. నిజాం కాలేజీకి వస్తుంది అంటే..మూడు రోజుల ముందు వచ్చి జనం ఎదురు చూసే వారు.ఇదంతా బండి సంజయ్ కి ఏం తెల్సు అని మంత్రి జగ్గారెడ్డి అన్నారు.తెలంగాణ లో ఎం పి సిట్లు గప్లత్ 8 వచ్చాయన్నరు. మళ్ళీ పెరుగుతాయి అనుకుంటున్నారు కానీ పెరగవు ఇందిరమ్మ గురించి ఏం తెలుసు నీకు మనం పుట్టక ముందే... ఇందిరమ్మ ఇళ్లు..జాగా ఇచ్చింద న్నారు.బండి సంజయ్ కి ఇందిరమ్మ చరిత్ర ఏం తెలుసు..? అన్నారు.నీ పార్లమెంట్ లో..నీ ఊరికే పోదాం.నీ సొంత ఊరుకు పోదాం ఇందిరమ్మ ఇండ్లు వచ్చాయో లేదో తెలుసుకుందాం .80 యేండ్ల అవ్వను అడిగితే చెప్తుంది ఇందిరాగాంధీ చరిత్ర




ఏంటో..? అరెండ్లు జైలు కి వెళ్ళింది ఇందిరమ్మ అని మంత్రి సమాధాన మిచ్చారు.ఇందిరాగాంధీ జైల్లో ఉన్నప్పుడే రాజీవ్ గాంధీ పుట్టాడు.బండి సంజయ్ కి ఏం తెలుసు.. తూ తెలియదు.. థా తెలియదుమేము అద్వానీ..వాజ్ పాయ్ గురించి ఎప్పుడూ తప్పుగామాట్లాడలేదు బంగ్లాదేశ్ కి స్వాతంత్రం ఇప్పించిన చరిత్ర సంజయ్ కి తెలుసా అన్నారు.మేము అద్వానీ..వాజ్ పాయ్ గురించి ఎప్పుడూ తప్పుగా మాట్లాడలేదన్నారు.బంగ్లాదేశ్ కి స్వాతంత్రం ఇప్పించిన చరిత్ర ఆమె దే నన్నారు.ఇందిరా గాందిగురించి ఎంత చెప్పిన తక్కువే .బీజేపీ పుట్టి 40 ఏండ్లు... కాంగ్రెస్ పుట్టి 140 ఏండ్లు .ఇందిరా గాంధీ జేజమ్మజేజమ్మ కి దగ్గు నేర్పినట్టు ఉంద న్నారు.ఇందిరమ్మ గురించీ మాట్లాడి నవ్వుల పాలు కావద్దన్నారు.నేను 13 ఏండ్లు ఉన్నప్పుడు ఇందిరాగాంధీ గురించి నాకు తెలియదు సంగారెడ్డి కి ఇందిరాగాంధీ వస్తుంది అంటే... తెల్లారి మూడు గంటలకు నన్ను మా అమ్మ పట్టుకుని ఉరికింది చూడటానిక న్నారు. బండి సంజయ్ వాళ్ళ అమ్మ కూడా అలాగే ఇందిరా గాంధీ నీ చూడటానికి అలాగే పరిగెత్తి ఉండేది. మోడీ.. అమిత్ షా కుటుంబ సభ్యులు కూడా అనాడు ఇందిరమ్మ అభిమానులే అయ్యి ఉండొచ్చు,అన్నారు.




# నాచారంలో ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుకలు జరుపుకున్న బిజెపి శ్రేణులు

**తెలంగాణ వీణ, హైదరాబాద్...**

76 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా నూతనంగా ఎన్నికైన నాచారం డివిజన్ అధ్యక్షులు కొమ్మగల్ల నవీన్ కుమార్ కి పూర్తి బాధ్యతలు అప్పచెప్తూ వారి ఆధ్వర్యంలోనే సంవిధాన్ గౌరవ్ దివస్ లో భాగంగా నాచారం డివిజన్ లో జాతీయ జెండా నవీన్ ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు మల్కా ప్రకాష్, బిజెపి ఎస్టీ. మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల నర్సింగ్ రావు,నాచారం డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ అనిత పద్మారెడ్డి,జిల్లా కిశాన్ మోర్చా ఉపాధ్యక్షులు రాగిరి మోహన్ రెడ్డి,సీనియర్ నాయకులు వై. సత్యనారాయణ, బేక్కరి రవీందర్ రెడ్డి, కాటిపల్లి రవీందర్ రెడ్డి,రాష్ట్ర యువ మోర్చా నాయకులు అభిషేక్ గౌడ్, కొరపాక అంజి,వీరప్రతాప్ రెడ్డి, శేఖర్ గుప్తా,రాఘవేంద్ర రెడ్డి, వెంకటేష్ గౌడ్, శ్రీమూర్తి నాగరాజు,సాయి గౌడ్, ఉదయ్, వరలక్ష్మి,రజియా,నిత్యా, కల్పనా, దింపుల్,కృష్ణ గౌడ్, శేఖర్, బాలకృష్ణ, భాస్కర్, బాలరాజ్, చారీ,ప్రవీణ్, రాకేష్, శ్రీధర్, చింటూ, దిలీప్, సాయి, సంతోషం, లోకేష్ మొదలగు డివిజన్ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# ప్రజా స్వామ్యాన్ని కాపాడుకోవల్సిన భాధ్యత మనందరిపై ఉంది.... మల్లెల నర్సింగ్ రావు

**సికింద్రాబాద్, వార్త మిర్రర్, జనవరి 26...తెలంగాణ వీణ**

ప్రజా స్వామ్యాన్ని కాపాడుకోవల్సిన భాధ్యత మనందరిపై ఉందని బిజేపీ జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల నర్సింగ్రావు పేర్కొన్నారు. నాచారంలోని భవన నిర్మాణ కార్మికుల సంఘం ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన గణ తంత్ర దినోత్సవ వేడుకలకు మల్లెల నర్సింగ్ రావు పాల్గొని అంబేద్కర్, మహనీయుల చిత్రపటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిజేపి నాయకులు రాగిరి మోహన్ రెడ్డి, కురపాక అంజి, బాల్ రాజ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.




# తొలి చైర్మన్ వీరన్న సేవలు చిరస్థాయి గుర్తింపు.. ధారావత్ రవీందర్

**తెలంగాణ వీణ, డోర్నకల్:**

డోర్నకల్ మున్సిపాలిటీ పరిపాలనలో చైర్మన్ వాంకుడోత్ వీరన్న తనదైన మార్కు చూపారని నాయకుడు ధారావత్ రవీందర్ తెలియజేశారు.ఆదివారం విలేకరులతో మాట్లాడారు.డోర్నకల్ ప్రజలకు సుపరిచితుడు,ప్రజా సేవకుడు వీరన్న పాలన ప్రజలకు చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. మూడు దశాబ్దాలుగా ప్రజా ఆశీర్వాదంతో పదవులను అలంకరించారని గుర్తు చేశారు.చిన్న పెద్ద తారతమ్యం లేకుండా అందరితో కలిసిపోయే నాయకుడని ఆయన కొనియాడారు.పట్టణ ప్రజలకు ఆయన సేవలు మరువలేనివని అన్నారు. ప్రజాక్షేత్రంలో ఆయన సేవలు మరింత అవసరమన్నారు.



# తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ నియోజకవర్గంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**తెలంగాణ వీణ, హైదరాబాద్...**

భారత 76వ గణతంత్రదినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ నియోజకవర్గం పరిధిలోని ఆయా డివిజన్లో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జి వల్లారపు శ్రీనివాస్ కుమార్ జెండాను ఆవిష్కరించారు. అడ్డగుట్ట లోని సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్దనున్న తెలుగుదేశం పార్టీ జెండా గద్దె వద్ద తెదేపా అడ్డగుట్ట డివిజన్ ప్రధాన కార్యదర్శి చందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తెదేపా సికింద్రాబాద్ ఇంచార్జ్ వల్లారపు శ్రీనివాస్ విచ్చేసి జాతీయ జెండాని ఆవిష్కరించారు.అనంతరం వల్లారపు శ్రీనివాస్ మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రలలోని యువత ముందుకు రావాలని, అభివృద్ధి చెందుతున్న భారతదేశం యొక్క ఖ్యాతిని మరింత ఇనుమడింప చేయాలనీ కోరారు.ఈ కార్యక్రమములో తెదేపా సీనియర్ నాయకులు సుదర్శన్ రెడ్డి, పందిరి నర్సిమ్మ, నటరాజ్, నాగేష్ ముదిరాజ్, రమేష్, సత్యం, పిట్ల శంకర్ ముదిరాజ్, చిరంజీవి రాజు, శేషిరేఖ, నాయుడు, బండి మురళి క్రిష్ణ, చంద్రమోహన్, తదితరులు పాల్గొన్నారు.









# సత్యనారాయణ మృతి పట్ల టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సంతాపం..

తెలంగాణా వీణా హైదరాబాద్

మాజీ ఎమ్మెల్సీ, జర్నలిస్ట్ ఆర్.సత్యనారాయణ మృతి పట్ల టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ తన ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు. తెలంగాణ ఉద్యమంలో తన వంతు పాత్ర పోషించిన ఆర్. సత్యనారాయణ శాసన మండలి సభ్యులుగా కూడా సేవలు అందించారని ఆయన గుర్తు చేసుకున్నారు. ఆర్.సత్యనారాయణ కుటుంబ సబ్యులకు తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

# పద్మ అవార్డ్ గ్రహీతలకు అభినందనలు ..

## టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్.

తెలంగాన వీణా హైదరాబాద్

తెలుగు రాష్ట్రాల నుంచి పద్మ అవార్డులకు ఎన్నికైన వారిని టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అభినందించారు. పద్మ విభూషణ్, పద్మ భూషణ్, పద్మ శ్రీ పురస్కారాలకు ఎంపికైన వారికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. వైద్య రంగంలో విశేష సేవలు అందించిన డాక్టర్ డి. నాగేశ్వర్‌రెడ్డికి పద్మవిభూషణ్, సినిమా, సేవా రంగాలలో విశేష సేవలు అందించిన నందమూరి బాలకృష్ణకు పద్మ భూషణ్ అలాగే మంద కృష్ణ మాదిగకు, కే.ఎల్.కృష్ణ, మాడుగుల నాగఫణిశర్మ, దివంగత మిర్యాల అప్పారావు, వద్దిరాజు రాఘవేంద్ర చార్య లకు పద్మశ్రీ అవార్డులు లభించడం హర్షణీయం అన్నారు.

# బండి సంజయ్ పై మంత్రి పొన్నం ఫైర్.

తెలంగాణ వీణా హైదరాబాద్

బండి సంజయ్ పై మంత్రి పొన్నం ప్రభాకర్ ఫైర్ అయ్యారు.గాంధీ భవన్ లో ఆయన మీడియా తొ మాట్లాడారు.బండి సంజయ్ ఇంట్లో నుంచి డబ్బులు ఇవ్వడం లేదు.ఇంధిరమ్మ పేరు పెడితే డబ్బులు ఇవ్వరా.. ఎలా ఇవ్వరో మేము చూస్తాం.ఇంధిరమ్మ పై అవహేళన గా మాట్లాడితే ఊరుకునేది లేద న్నారు.ఇంధిరమ్మ ను వాజ్ పాయ్ కాళీమాత తో పొల్చారు..10 నెలల కాలంలో జీఎస్టీ రూపం లో 37 వేల కోట్ల రూపాయలు కేంద్రం వసూలు చేసింది....మరి కేంద్రం తెలంగాణ కు ఇచ్చింది ఎంత.దీన్ దయాల్ అంత్యోదయ , దీన్ దయాల్ గృహ జ్యోతి లాంటి పేర్లు పథకాలకు ఎందుకు పెట్టారు. వీళ్లేమైనా దేశం కోసం ప్రాణత్యాగం చేసారా అని ప్రశ్నించారు.తెలంగాణ నుంచి ఉన్న ఇద్దరు కేంద్ర మంత్రులు ఒక్క రూపాయన్న కేంద్రం నుంచి అదనంగా తెచ్చారా..భారతీయులు ఇంధిరమ్మ ను ఇంకొక్క మాట అన్న ఊరుకోరు..అన్నారు

కేటీఆర్ కు మంత్రి కౌంటర్..దరఖాస్తు లు తీసుకుంటుంటె.. పథకాలకు దరఖాస్తు లు ఎందుకు అన్నారు.కేటీఆర్ ఏ ఊరికి పోదమో నవ్వే డిసైడ్ కా...ఒక్క లబ్ధిదారుడికైనా అన్యాయం జరిగితే అప్పుడు అడుగు.అని కౌంటర్ ఇచ్చారు.అసహనం కు కేటీఆర్ పరాకాష్ట. బిఆర్ఎస్ ఆర్థిక విధ్వంసం తర్వాత కూడా సంక్షేమ పథకాలను కొనసాగిస్తున్నా మన్నారు.కేటీఆర్ కు కాంగ్రెస్ సంక్షేమం జీర్ణం కావడం లేదు.. అందుకే ఈనో ప్యాకెట్లు పంపిస్తామని వివరించారు.




# 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో ముఖ్యఅతిథి పాల్గొన్న బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్..

తెలంగాణ వీణ/నాచారం:

నాచారం ఢిల్లీ పబ్లిక్ స్కూల్ భారతీయ మజ్దూర్ సంఘ్ ఆధ్వర్యంలో జరిగిన 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్, మీర్పేట్ డివిజన్ అధ్యక్షుడు మునుగంటి రాంప్రదీప్, బి ఎం ఎస్ రాము, ప్రధానకార్యదర్శి కోటేశ్వర్ రావు మరియు డ్రైవర్లు, ఆయాలు అటెండర్లు పాల్గొన్నారు.





# పద్మ శాలి సంఘం ఆధ్వర్యం లో జండవిష్కరణ

తెలంగాణా వీణా హైదరాబాద్

వారసిగూడ లోని పద్మ శాలి సంఘం ఆధ్వర్యంలో 76వ ఘనతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.పద్మశాలి సంఘం ఆవరణలో అధ్యక్షులు సుదర్శన్ చేతులమీదుగా జెండాను ఆవిష్కరించారు.కార్యక్రమంలో బొమ్మ నరేందర్,కార్పొరేటర్ కంది శైలేజ.కంది నారాయణ ఆధం సంతోష్ సికింద్రాబాద్ పద్మషాలి సంఘ అధ్యక్షులు పుల మారుతీ చిక్క దేవిదాస్ ఎనుగంటి రాజు కళ్లేపల్లి రాజు గోలి జనార్దన్ అల్లి గోవింద్ శ్రీధర్ బలరాం లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.




# మాణికేశ్వరి నగర్ లో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు.

## జెండా ఆవిష్కరించిన టిడిపి తార్నాక డివిజన్ అధ్యక్షులు గండికోట విజయ్ కుమార్..

తెలంగాణ వీణ/తార్నాక:

76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా తెలుగుదేశం పార్టీ సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ,తార్నాక డివిజన్ మాణికేశ్వరినగర్ లో స్ట్రీట్ నంబర్ 6.,మరియు 7.టెంపుల్.కమ్యూనిటీ హాల్ లో టిడిపి తార్నాక డివిజన్ అధ్యక్షులు గండికోట విజయ్ కుమార్ ముఖ్యఅతిది గా పాల్గొని జాతీయ జెండాను ఎగరవేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బస్తీ పెద్దలు ఏముల మల్లేష్ , రవికుమార్ శర్మ, టిడిపి నాయకులు, వి.సహదేవ,లోకేష్,బి .శివ,ప్రభాకర్,






# అనిషా ఎంక్లేవే లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు..

తెలంగాణవీణ , కీసర :

కీసర మండలం దమ్మాయిగూడ మున్సిపాలిటీ లోని 6వ వార్డ్ అనిషా ఎంక్లేవే వెల్ఫేర్ అసోసియేషన్ లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. 74 వ భారత రాజ్యాంగ గణతంత్ర దినోత్సవ సందర్భంగా కాలనీ అధ్యక్షులు బీరం సాంబ శివ రెడ్డి కాలనీ వాసులతో కలిసి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కాలనీ వాసులందిరికి 74 వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుని వారి ఆదర్శాలకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. కుల మతలకు అతితంగా జరుపుకునే ఈ పండుగని విజయవంతం చేసినందుకు అందరికి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమం లో అసోసియేషన్ సభ్యులు మువ్వా త్రినాథ్, బీరం రాజ్ కుమార్, షేక్ మౌలానా, ఫనీంద్ర, అరుణ్ కుమార్, యామిని, పి వెంకటేష్, వెంకట్, దిలీప్ రాథోడ్ అలాగే కాలనీ సభ్యులు పాల్గొన్నారు.



# గణతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొన్న ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్,వైస్ ప్రిన్సిపాల్

తెలంగాణ వీణ/ఓయూ:

76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఘనంగా జరిగాయి.చారిత్రక ఉస్మానియా విశ్వవిద్యాలయ ఆర్ట్స్ కళాశాల భవనంపై ఉపకులపతి ఆచార్య కుమార్ మొలుగరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధకులు, ఉద్యోగులను ఉద్దేశించి ప్రసంగించారు. భారత రాజ్యాంగం స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాన్ని అందించాయని గుర్తు చేశారు. ప్రతిష్టాత్మక ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపకులపతిగా గర్విస్తున్నానన్న ప్రొఫెసర్ కుమార్. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ చంద్రశేఖర్,వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మంగు నాయక్ పాల్గోన్నారు.వారితో పాటు ఆయా విభాగాల డీన్లు, ప్రిన్సిపల్స్, డైరెక్టర్లు, విభాగాధిపతులు, అధ్యాపక, ఉద్యోగ సంఘాల నాయకలు, విద్యార్థులు, పరిశోధకులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.







# నాచారం డివిజన్ లో ఘనంగా 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు..

## జెండా ఆవిష్కరించిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్.

తెలంగాణ వీణ/నాచారం:

76 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా నాచారం డివిజన్ పరిధిలో జరిగిన పలు జెండా ఆవిష్కరణ కార్యక్రమాలలో పాల్గొన్న మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్. శక్తి కేంద్రం ఇంచార్జ్ గోపాల్ గోద ఆధ్వర్యంలో, శక్తి కేంద్ర ఇంచార్జ్ గంధ మల్ల గోపి ఆధ్వర్యంలో, శక్తి కేంద్రం ఇంచార్జ్ మంజులవాని ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమాలలో జిల్లా కౌన్సిల్ సభ్యులు చంద్రమౌళి, రాజి రెడ్డి,యోగేశ్వర్ రెడ్డి, నవీన్ గౌడ్,గంధమల్ల గోపి,నవీన్ కుమార్, శ్రీధర్ రెడ్డి,మోర నర్సింహా రెడ్డి,క్రాంతికుమార్,వెంకట్ నాయక్, శ్రీనివాస్ యాదవ్,వినోద్ జాదవ్, లింబాజీ, దినేష్ చౌదరి,మంజుల వాణి, రజియా, పార్వతి,మంజుల మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.







తెలంగాణ వీణ

జనరల్

27 సోమవారం జనవరి 2025

## తార్నాక లేబర్ అడ్డాలో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు..

**తెలంగాణ వీణ/తార్నాక:**

తార్నాక లేబర్ అడ్డాలో జిల్లా కార్యదర్శి మల్లికంటి వీరన్న ఏర్పాటు చేసిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న జిహెచ్ఎంసి మాజీ మేయర్ బండ కార్తీక చంద్రారెడ్డి బండ చంద్రారెడ్డ డివిజన్ ప్రెసిడెంట్ ఉపేందర్ యాదవ్ శ్రీనివాస చారి రజక సెల్ నాయకులు కొన్ని సంపత్ టెంపుల్ సాయి చరణ్ రాజ్ కిరణ్ శ్రీను మణికంఠ చింటూ యాదగిరి ధర్మ రాజకుమార్ లేబర్ నాయకులు ఆటో మల్లయ్య పెయింటర్ రాజు నరేష్ లక్ష్మణ్ ప్రజలు నాయకులు పాల్గొన్నారు



# సనాతన ఎంటర్ప్రెన్యూర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో 2025 బిజినెస్ ఎక్స్పో





**తెలంగాణ వీణ/నాచారం**

తెలంగాణ రాష్ట్రంలో సనాతన ఎంటర్ప్రెనేర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో మల్లాపూర్ నోమా ఫంక్షన్ హాల్ లో 2025 బిజినెస్ ఎక్సపో మీట్ నిర్వహించారు. ఈ బిజినెస్ ఎక్స్పో మీట్ లో సుమారు 10 స్టాళ్లను నిర్వహించారు. 300 మంది సభ్యులు ఈరోజు తమ పేర్లను ఎంట్రీ చేయించుకున్నారు. ఈ ఎక్స్పోలో సనాతన ఎంటర్ప్రెనేర్స్ అసోసియేషన్ ఇండియా ప్రెసిడెంట్ సత్య శ్రీరంగం, అమృత్ ముళ్ళపూడి, శ్రీకాంత్ గోటేటి, శ్రవణ్ కొండల, పీసపాటి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సనాతన ఎంటర్ప్రెనేర్స్ అసోసియేషన్ బ్రాహ్మణ సామాజిక వర్గంకు చెందినది. అందులో ఉన్న మేధావులను, అనేక వ్యాపారాలలో ఉన్న వ్యాపారవేత్తలను సమాజానికి ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దుతూ , ఆర్థికంగా ఏ విధంగా అభివృద్ధి చెందాలి, తోటి వారికి ఏ విధంగా ఉపయోగపడాలి అనే అంశాల పైన సనాతన ఎంటర్ప్రెనేర్స్ అసోసియేషన్ ఎక్స్పో ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ బిజినెస్ మీట్ లో అనేక సంస్థల సీఈఓ లు మాట్లాడడానికి రావడం జరిగింది,వారు బిజినెస్ కు సంబంధించిన అనేక సలహాలు సూచనలు కూడా ఇవ్వడం జరిగింది. ప్రస్తుతం ఉన్న సమాజంలో ఏ వ్యాపారం అయితే లాభదాయకంగా ఉంటుంది. ఏ వ్యాపారం తక్కువ పెట్టుబడి తో ఎక్కువ లాభాలు వస్తాయి. ఆ వ్యాపారాలు కూడా ప్రజలకు ఏవిధంగా ఉపయోగపడటాయి ,అనే అంశాలపైన స్థూలంగా సూక్ష్మంగా వివరించడం జరిగింది. ఇలాంటి ఎక్స్పోల వల్ల వ్యాపారంలో ప్రగతి సాధించడానికి, వ్యాపారంలో అందరినీ కలుపుకొని ముందుకు వెళ్లడానికి ఇది ఒక వేదికగా నిలిచిందన్నారు. సనాతన ఎంటర్ప్రెనేర్స్ అసోసియేషన్ సభ్యులు ఈ ఎక్స్పోలో పాల్గొన్న సభ్యులకు , కంపెనీల అధినేతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## నూతన సంవత్సరం కేలండర్ ఆవిష్కరణ

**తెలంగాణ వీణ/తార్నాక:**

బహుజన హక్కుల పరిరక్షణ కోసం సమసమాజ నిర్మాణ జాతి రత్నాల ఆశయాల సాధన సంఘం పని చేస్తుందని సంఘం చైర్మెన్ యం.బలరామ్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం సంఘం ఆధ్వర్యంలో లాలాపేటలోని 76వ గణతంత్ర దినోత్స వేడుకలను ఘనంగా నిర్వహించారు. జెండా ఆవిష్కరణ చేసి అందరికి స్వీట్లు పంపిణి చేశారు. అనంతరం సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సరం 2025 కేలండర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్. ఆంజనేయులు, ప్రసిడెంట్ బండి మహేశ్, రమణ, వై. రమాకాంత్ తదితరులున్నారు.



## తెలంగాణ పెద్దన్న రాజేష్ గౌడ్ ఆధ్వర్యంలో మెట్టుగూడ డివిజన్ లో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**తెలంగాణ వీణ హైదరాబాద్ ...**

బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రాజేశ్ గౌడ్ (తెలంగాణ పెద్దన్న ) ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం వేడుకలు ఆదివారం మెట్టుగూడ డివిజన్ విజయపురి కాలనీలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేష్ గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్వాతంత్రం కోసం పోరాడిన మహనీయులను స్మరించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ రాంచందర్, మూల్ సింగ్ , జె. వేణుగోపాల్ పట్నాయక్ , విజయ్, నాగేందర్, విజయపురి వాసులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు..



## గణతంత్ర దినోత్సవం సందర్భంగా స్వేచ్ఛ సంస్థ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం

**తెలంగాణ వీణ, హైదరాబాద్...**

ఉప్పల్ నియోజకవర్గంమల్లాపూర్ లోని జడ్.పి.హెచ్.ఎస్. స్కూల్ లో గణతంత్ర దినోత్సవం సందర్భంగా స్వేచ్ఛ సంస్థ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ హైస్కూల్ మల్లాపూర్ విద్యార్థినులకు సానిటరీ నాప్కిన్స్ అందించడంతో పాటు, వారికి ఆరోగ్య%శీ%, విద్య పై అవగాహన కల్పించి బిస్కెట్ ప్యాకెట్లను క పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని స్వేచ్ఛ సంస్థ వ్యవస్థాపకురాలు, అధ్యక్షురాలు నిక్షిప్త రెడ్డి కురా (వాషింగ్టన్, యూఎస్ఏ),బృందం ఆధ్వర్యంలో నిర్వహించగా, ఆమె సోదరి కుటుంబం అయిన వేల్పుల వాణి సాయి కుమార్, వారి కుమార్తె వేల్పుల మహిరా సాధ్వి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. నిక్షిప్త రెడ్డి, రామ్ మనోజ్, యష్నా నీర మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.




## బిజెపి ఆధ్వర్యంలో తార్నాక లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**తెలంగాణ వీణ, హైదరాబాద్...**

తార్నాక డివిజన్ బిజెపి అధ్యక్షులు ఉపేందర్ యాదవ్ ఆధ్వర్యంలో తార్నాక డివిజన్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన నాయకులు కార్యకర్తలతో కలిసి మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వెంకటేష్ గౌడ్, పోచయ్య యాదవ్, ఆకుల శ్రీనివాస్, శ్రీనివాస్ చారి, కరుణాకర్, సుక్క గణేష్ ముదిరాజ్, ఘర్ష మోహన్, సుబ్బారావు తో పాటు పలువురు పాల్గొన్నారు.



## తార్నాక లో ఘనంగా 76 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు..

**తెలంగాణ వీణ/తార్నాక:**

చింతల్ బస్తి తార్నాకఈరోజు భారతదేశంలోని ప్రజల తలరాతలు మార్చిన 76 వ స్వాతంత్ర దినోత్సవం భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజుగా భారత ప్రజల ఒకే ఒక్క ఆయుధం ఓటు హక్కుతో బతుకులు మార్చుకునే అవకాశం ఇచ్చినటువంటి డాక్టర్ భీమ్ రావు రాంజీ అంబేద్కర్ కి పూలమాల వేస్తూ నివాళులర్పిస్తూ బడుగు బలహీన వర్గాల పంచదానివాళ్ళ బతుకులు మార్చాలని సమానత్వాన్ని ప్రతి మనిషికి సమాన హక్కు ఉండాలని ప్రతిదీ భారత రాజ్యాంగంలో పొందుపరుస్తూ ప్రతి ఒక్కరి గౌరవించాలని ఉద్దేశంతోనే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు లిఖిత రాజ్యాంగాన్ని 19 50 జనవరి 26న నిండు పార్లమెంట్లో ఇంప్లిమెంట్ చేయడం జరిగింది కానీ రాజ్యాంగం ద్వారా ప్రజలకు మేలు జరుగుతుంది అని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి ఆశించారు కానీ ఇక్కడ ఉన్నటువంటి రాజకీయ నాయకులు రాజ్యాంగానికి విరుద్ధంగా పరిపాలన చేస్తూ ప్రజలకు రాజ్యాంగంలో ఉన్నటువంటి ఆర్టికల్స్ ని ఇంప్లిమెంట్ చేయకపోవడం తప్పుదోవ పట్టించడం జరుగుతుంది ఇప్పటికి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు ఈ యొక్క భారత రాజ్యాంగం ఉన్నప్పటికీను వారికి అన్యాయాలు అక్రమాలు అన్ని జరుగుతూనే ఉన్నాయి. ఇట్లు జై భీమ్ సుద్దాల సురేష్ ఎం రాజయ్య షాబుద్దీన్ టి లక్ష్మణ్ ఎండి రైముద్దీన్ టి హరిబాబు మొదలైన వాళ్లు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు.



## తార్నాక లేబర్ అడ్డా వద్ద ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**తెలంగాణ వీణ హైదరాబాద్....**

తార్నాక లేబర్ అడ్డాలో జిల్లా కార్యదర్శి మల్లికంటి వీరన్న ఏర్పాటు చేసిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిహెచ్ఎంసి మాజీ మేయర్ బండ కార్తీక చంద్రారెడ్డి,నాయకులు బండ చంద్రారెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్ ఉపేందర్ యాదవ్, శ్రీనివాస్ చారి, రజక సెల్ నాయకులు కొన్నే సంపత్, టెంపుల్ సాయి, చరణ్ రాజ్ ,కిరణ్, శ్రీను, మణికంఠ, చింటూ, యాదగిరి, ధర్మ, రాజకుమార్, లేబర్ నాయకులు ఆటో మల్లయ్య, పెయింటర్ రాజు, నరేష్, లక్ష్మణ్, ప్రజలు నాయకులు పాల్గొన్నారు.



## ప్రగతి ధర్మారంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**రామాయంపేట తెలంగాణ వీణ**



రామాయంపేట మండలం ప్రగతి ధర్మారం గ్రామంలో 76 వ.గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీ కమిటీ హాల్ వద్ద బొడ్డు సురేష్ జాతీయ జెండా ఎగురవేసి జాతీయ గీతా పాలన చేశారు. ఈ కార్యక్రమంలో ప్రగతి ధర్మారం గ్రామస్తులు బొడ్డు సురేష్ తో పాటు, నక్కని బాబు, అనిల్, స్వామి, పర్శి , సుమంత్, నాగారాజు, ఆదర్శ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
27 సోమవారం జనవరి 2025

# జనరల్

## ఘనంగా లాలాపేట్ విద్యోదయ పబ్లిక్ స్కూల్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**తెలంగాణ వీణ, హైదరాబాద్....**

లాలాపేట్ లోని విద్యోదయ పబ్లిక్ స్కూల్ 1999..2000 పదవ తరగతి బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం స్కూల్లో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమ తమ యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. పూర్వజ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా స్కూల్ హెడ్మాస్టర్ బ్రహ్మచారి, టీచర్లు నాగలక్ష్మి, లక్ష్మి, గీత తదితరులను ఘనంగా సన్మానించారు.



## విజయ స్కూల్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**తెలంగాణ వీణ, కాప్రా:**

కాప్రా విజయ హైస్కూల్ లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాఠశాల చైర్మన్ బసప్ప జండా ఎగురావేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగాని అమలుపరిచిన తరువాత, స్వతంత్ర భారతదేశం సర్వసత్తాక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాంగగా అవతరించిదన్నారు, ప్రతి సంవత్సరం ఈరోజును గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు యన్.సి.సి.ఏయిర్ వింగ్, ఆర్మీవింగ్ కవాతు వీక్షకులను ఆకట్టుకున్నాయి. అరబిక్ నృత్యాలతోపాటు దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన మోహిని యాట్టం, భాంగ్ర, దంగర్, చెంబ, భావాయ్, యక్షగానం, ఒడిస్సీ, కూచిపూడి, బిహు, భరతనాట్యం వంటి శాస్త్రీయ నృత్య సాంస్కృతిక కార్యక్రమాలు మరియు కర్రసాము వంటి చక్కటి వేషధారణలతో అబ్బురపరిచాయి.దేశభక్తి గీతాలు,విద్యార్థుల ఉపన్యాసాలు అలరించాయి. కార్యక్రమంలో కరస్పాండెంట్ కొప్పునూరి రాజేశ్వర్, డైరెక్టర్ కొప్పునూరి వీణ, ప్రిన్సిపాల్ దేవినేని వెంగబాబు, ప్రధానోపాధ్యాయురాలు అద్దంకి పద్మావతి, పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.




## దత్తారం ప్రాథమిక పాఠశాలలో 76వ గణతంత్ర దినోత్సవం

**నాగర్ కర్నూల్ జనవరి 26 తెలంగాణ వీణ**

నాగర్ కర్నూల్ జిల్లా లింగాల మండల పరిధిలోని దత్తారం ప్రాథమిక పాఠశాలలో 76వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని జాతీయ జెండా ఎగరవేయడం జరిగింది మరియు సాంస్కృతిక నృత్యాలు ప్రైజులు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ జోష్ణవి స్కూల్ విద్య వాళ్లంటీర్ వరలక్ష్మి గ్రామపంచాయతీ కార్యదర్శి రాజేష్ రెడ్డి స్కూల్ సిబ్బంది మార్కం సుధాకర్ మరియు గ్రామస్తులు యువకులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది



GS9TV తెలుగు
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
తెలుగు దినపత్రిక
విలేకరులు కావలెను
అతి కొద్ది కాలంలోనే ప్రజలకు ప్రజాప్రతినిధులకూ వారధి గా ప్రదర్శింపబడుతున్న
GS9TV కేబుల్ ఛానల్, తెలంగాణ వీణ తెలుగు దినపత్రికకు
అన్ని జిల్లాల నుండి విలేకరులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి.
సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు
8328209811
9703024024

## ఓయూ టెక్నికల్ స్టాఫ్ అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఓయూ విసి ప్రొ. కుమార్ మొలగారం

**తెలంగాణ వీణ, హైదరాబాద్...**

ఉస్మానియా యూనివర్సిటీ టెక్నికల్ స్టాఫ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ కుమార్ మొలగరం ఆవిష్కరించారు. అంతకుముందు నాన్ టీచింగ్ హోమ్ లో ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమం సందర్భంగా మువ్వన్నెల జెండాను విసి ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఓయూ ఎన్జీవోస్ ఇంచార్జ్ అధ్యక్షుడు కె. భీమయ్య, జనరల్ సెక్రటరీ రవి, టెక్నికల్ అధ్యక్షుడు కె. ఎస్. నాగరాజరావు, జనరల్ సెక్రటరీ ఎస్. విజయ్ కుమార్, ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు టి. శివ శంకర్, జనరల్ సెక్రటరీ అక్బర్ బేగ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎండి అబ్దుల్ జలీల్, సెక్రటరీ సి. కృష్ణయ్య, కార్యదర్శి సరోజ, కార్యదర్శి ఇక్బాల్ హుస్సేన్, కోశాధికారి బి. సాంబయ్య ప్రధాన కార్యదర్శి ఎస్.విజయ్ కుమార్ ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది...

**తెలంగాణ వీణ/నాచారం:**

జాతీయ స్థాయి బాడీ బిల్డింగ్ పోటీలు మల్లాపూర్ లో ఘనంగా ప్రారంభించారు.ఉప్పల్ నియోజకవర్గం మల్లాపూర్ డివిజన్ లో ఏజీ క్లాసిక్ నిర్వాహకులు గౌతమ్, అభిషేక్, పరమేష్ వెంకట్, ఆధ్వర్యంలో జాతీయస్థాయి భాడి బిల్డింగ్ పోటీలు మల్లాపూర్ వివిఎన్ఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది అన్నారు.దీనికి కావాల్సిన ఆహారపు అలవాట్ల ను కూడా మార్చుకోవాలి.అప్పుడే తమ బాడీ తమ అధీనంలో ఉంటుంది. బాడీ బిల్డింగ్ లో వివిధ క్యాటగిరిలో గెలుపొందిన వారికి 75000 ఎలక్ట్రికల్ బైక్,క్యాష్ మరియు మెడల్, సర్టిఫికెట్ అందజేస్తున్నామన్నారు ఈ పోటీలో 200 నుండి 300 మంది బాడీ బిల్డర్స్ పాల్గొన్నారని అన్నారు. ఈ బాడీ బిల్డింగ్ పోటీలలో సౌత్ లో ఉన్న అన్ని రాష్ట్రాల నుండి బాడీ బిల్డర్స్ పాల్గొన్నారు. అంతర్జాతీయ స్థాయిలో బాడీ బిల్డింగ్ పోటీల్లో పాల్గొనడమే ఏజీ క్లాసిక్ ఫిట్నెస్ ఎక్స్పో లక్ష్యం అని అన్నారు.







## నాచారం లో ఘనంగా 76 గణతంత్ర దినోత్సవ వేడుకలు ముఖ్య అతిథిగా హాజరైన సామాజిక కార్యకర్త సోమ భావనగౌడ్..

**తెలంగాణ వీణ/నాచారం:**

నాచారం ఎర్రగుంట లో 76 గణతంత్ర దినోత్సవ ఘనంగా నిర్వహించారు. నాచారం విలేజ్ నేతాజీ క్లబ్ ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవం నిర్వహించారు. గణతంత్ర దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సామాజిక కార్యకర్త సోమ భావనగౌడ్ హాజరై గణతంత్ర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం అంటే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గుర్తొస్తారని ఆయన ఆయన చేసిన సేవలను దేశ ప్రజలందరూ స్మరించుకుంటారని తెలియజేశారు.





## తార్నాకలో ఘనంగా గణతంత్ర దినోత్సవాలు ...

**తెలంగాణ వీణ/తార్నాక:**

76 ఆరవ గణతంత్ర దినోత్సవ వేడుకలను తార్నాకలో టిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక టిఆర్ఎస్ నాయకులు శివ ఆధ్వర్యంలో తార్నాక సండే మార్కెట్లో నిర్వహించిన వేడుకల్లో టిఆర్ఎస్ గ్రేటర్ యువజన విభాగం అధ్యక్షులు ఆలకుంట హరి ముఖ్య అతిథిగా పాల్గొని జెండాను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మధుకర్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు



## నల్లకుంట పోలీస్ స్టేషన్ చిలకలగూడ పోలీస్ స్టేషన్ల ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

### జాతీయ జెండాను ఆవిష్కరించిన ఏసీపి సంపత్ కుమార్

**తెలంగాణ వీణ, హైదరాబాద్...**

76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను చిలకలగూడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, నల్లకుంట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ల ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఏసిపి సంపత్ కుమార్, ఇన్స్పెక్టర్ డి. రాంబాబు మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు పోలీసు అధికారులకు సిబ్బందికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.





# జాతీయ జెండా ఆవిష్కరించిన జిల్లా జడ్జి బి ప్రతిమ

**కరీంనగర్ తెలంగాణ వీణ**

76 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి ప్రతిమ జాతీయ జెండాను ఆవిష్కరించారు . ఆదివారం జిల్లా కోర్టు ఆవరణలో పోలీస్ కవాతులు స్వీకరింరించిన జిల్లా జడ్జి, మహాత్మా గాంధీ, డా. ఆర్ అంబేద్కర్ ల ఫోటోలకు పూల మాల వేసి అనంతరం జాతీయ జెండా ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పీవీ రాజ్ కుమార్, బేతి మహేందర్ రెడ్డి , జిల్లా అదనపు న్యాయమూర్తులు, మెజిస్ట్రేట్లు, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మన్ రావు, బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు, మహిళా న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పోలీస్ అధికారులు పాల్గొన్నారు. అనంతరం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన న్యాయవాదులకు జిల్లా జడ్జి, అదనపు జిల్లా జడ్జిల చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు.





# శ్రీ వెంకటేశ్వర కాలనీలోజాతీయ జెండా ఆవిష్కరించిన చిందం నరసయ్య...

## - చత్రపతి శివాజీ విగ్రహ స్థాపన కోసం భూమి పూజ...

**కరీంనగర్ తెలంగాణ వీణ**

కరీంనగర్ నగరపాలక సంస్థ 8వ డివిజన్ అలుగునూర్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీ వెంకటేశ్వర కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చిందం నరసయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం అనేక ప్రాథమిక హక్కులను కల్పించిందన్నారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ సారథ్యంలో దేశానికి గొప్పనైన రాజ్యాంగం అందించిందన్నారు. కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 75వ గణతంత్ర దినోత్సవ వజ్రోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకుని, జెండా ప్రాంగణం వద్ద దేశం కోసం వీరోచిత పోరాటం చేసిన మహనీయుడు, హిందూ హృదయ సామ్రాట్ చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ స్థాపన కోసం భూమి పూజ నిర్వహించడం జరిగిందని తెలిపారు. భావితరాలకు కాలనీలోని జెండా ప్రాంగణం స్ఫూర్తిదాయకంగా నిలిచే విధంగా ఫ్రీడమ్ ఫైటర్స్, మహనీయుల చిత్రాలు, విగ్రహాలను ఏర్పాటు చేస్తామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఇట్టి వేడుకల్లో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ బాధ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర ,సుధాకర్ రెడ్డి , ముత్యాల శంకర్ శర్మ , మృత్యుంజయం, బైరి లక్ష్మయ్య, రాజిరెడ్డి, మృత్యుంజయం, బండి మొగిలి, అనంతరెడ్డి, నారాయణ, చిందం అంజి, బొంతల రాణి , శోభ శ్రీ పంచముఖ



హనుమాన్ దేవాలయ ప్రధాన అర్చకులు తిరునగిరి చక్రధర స్వామి, కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పూసాలలో ఘనంగా జెండా ఆవిష్కరణ వేడుకలు

**సుల్తానాబాద్ పెద్దపల్లి జిల్లా జనవరి 26 తెలంగాణ వీణ**

సుల్తానాబాద్ మున్సిపల్ కేంద్రంలోని పూసాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం గాంధీజీ సుభాష్ చంద్రబోస్ ల చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించడంతో పాటు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం ప్రజా ప్రతినిధులు ప్రజలు విద్యార్థులు జాతీయ గీతాలాపన చేయడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మన దేశం గొప్ప చరిత్రకు, ప్రజాస్వామ్య సూత్రాల నిబద్ధతకు నిదర్శనం అన్నారు. దేశ రాజ్యాంగాన్ని అమలు చేయడానికి కృషి చేసిన నాయకులందరి త్యాగాలను మరిచిపోవద్దని తెలిపారు. ఈ సందర్భంగా మండల ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు వేగోళం అబ్బయ్య గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర శ్రీనివాస్ గౌడ్, బిజెపి నాయకులు వేగోళం మల్లేశం, వేగోళం మధుకర్ గడ్డం శంకర్, వేగోళం శంకర్ గడ్డం అంజి, వేగోళం శ్రీను వేగోళం సుమన్, ఆగండ్ల శంకర్, వడాల శేఖర్ వైద్య శివ వేగోళం అనిల్ సాయి తదితరులు పాల్గొన్నారు..



# గాంధీనగర్ లో పారిశుద్ధ కార్మికులకి దక్కిన అరుదైన గౌరవం

**సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా జనవరి-26తెలంగాణ వీణ**

సుల్తానాబాద్ మున్సిపాలిటీ పరిధిలో గాంధీనగర్ పదవ వార్డ్ లో గణతంత్ర దినోత్సవ వేడుకలు పారిశుద్ధ్య కార్మికులు రమేష్ తో జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. మున్సిపల్ సిబ్బంది కరోనా విపత్కర పరిస్థితులలో సైతం మున్సిపాలిటీ ప్రజలకి ఎలాంటి ఇబ్బంది కలగకుండా వారి ప్రాణాలు సైతం లెక్కచేయకుండా ప్రజలకు సేవలు అందించడం వలన వారికి ఇవ్వాలనే ఉద్దేశంతో వార్డు కౌన్సిలర్ అనుమాల అరుణ-బాబురావు మున్సిపల్ పారిశుద్ధ కార్మికులచే జెండా ఆవిష్కరించడం జరిగినది. ఈ సందర్భంగా వారు చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ వారిని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆదర్శ యూత్ సభ్యులు ,వార్డ్ పుర ప్రముఖులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు..



# అమీన్పూర్ లో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు.

## - జాతీయ జెండాను ఎగరవేసిన బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు కాటా సునీత రాజు గౌడ్.

## - బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు కాటా సునీత రాజు గౌడ్ ఆధ్వర్యంలో

**అమీన్పూర్ / జనవరి 26/ తెలంగాణ వీణ :**

అమీన్పూర్ లో 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. అమీన్పూర్ బి ఆర్ ఎస్ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎగరవేశారు .ఈ సందర్భంగా కాటా సునీత రాజు గౌడ్ మాట్లాడుతూ పరిధిలోని ప్రజలందరికీ 76 వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు భారతరత్న దేశ రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నిర్మించిన రాజ్యాంగం అమల్లోకి వచ్చే నేటితో 76 ఏళ్లు పూర్తయిన శుభ సందర్భమని అన్నారు. కుల, మత, హోదా ప్రాతిపదికన రాజ్యాధికారం ఎవరి చేతుల్లో ఉండకూడదని ప్రజాస్వామ్య రాజ్యాంగాన్ని రూపొందించి ప్రతి పౌరుడికి ఓటు హక్కు అనే ఆయుధాన్ని అందజేసి అర్హులైన వారిని ప్రజాప్రతినిధులుగా ఎన్నుకొనే గొప్ప అవకాశం కల్పించింది అంబేద్కర్ అని కాట సునీత రాజు గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ బీఆర్ఎస్ నాయకులు రవి కిరణ్, ఆంజనేయులు, యూసఫ్,అమీన్పూర్ బి ఆర్ ఎస్ నాయకులు, యువకులు, చిన్నారులు పెద్ద సంఖ్యలు పాల్గొన్నారు



# 76వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన అంబేద్కర్

## - యువజన సంఘం మొగుళ్ళపల్లి గ్రామ శాఖ

**తెలంగాణ వీణ మొగుళ్ళపల్లి:**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మొగుళ్ళపల్లి గ్రామ శాఖ ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం గ్రామ శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద మొగుళ్ళపల్లి అంబేద్కర్ యువజన సంఘం గ్రామ అధ్యక్షులు బండారి కుమార్ జెండా ఆవిష్కరణ చేశారు అలాగే అంబేద్కర్ యువజన సంఘం గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి బండారి అశోక్ ఎస్సీ కమ్యూనిటీ హాల్ వద్ద జెండా ఆవిష్కరణ చేశారు ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో పి ఎస్ సి ఎస్ వైస్ చైర్మన్ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి నీరటి మహేందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారి కుమార్ యాదవ్, అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు మంగళపల్లి శ్రీనివాస్, ముఖ్య సలహా దారులు బండారి శ్రీనివాస్, బండారి రాజు, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు బండారి సదా రాజు, ముఖ్య సలహాదారులు శనిగరపు రాజు, శనిగరపు శ్రీనివాస్ మాజీ వార్డ్ మెంబర్, ఎలకటూరి సురేందర్, బండారి బాబు, మంగళపల్లి సాంబయ్య, గుడిమల్ల రమేష్, డప్పు కళాకారులు బండారి బిక్షపతి, బండారి రత్నాకర్, బండారి అశోక్, బండారి రాకేష్, మేకల రాజు ,కేశవ స్కూల్ యజమాన్యం మరియు విద్యార్థిని విద్యార్థులు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు.

**ఆత్మకూరు తెలంగాణ వీణ జనవరి 26 '**

ఆత్మకూరు మండలంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం వివిధ శాఖల అధికారులు వివిధ పార్టీల నాయకులు ప్రజా ప్రతినిధులు విద్యాసంస్థలు యువజన కుల సంఘాల నేతలు ఘనంగా నిర్వహించారు ఆత్మకూరు మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో తహసిల్దార్ జగన్మోహన్ రెడ్డి, మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి ఆత్మకూరు పోలీస్ స్టేషన్లో సీఐ ఆర్ సంతోష్ కుమార్ జాతీయ జెండాలను ఎగురవేసి స్వీట్లు మిఠాయిలను పంపిణీ చేశారు. అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ స్పందన, ఆత్మకూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ కార్యదర్శి శ్వేత జాతీయ జెండాలను ఆవిష్కరించారు. కొత్త బస్టాండ్ సమీపంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కమలాపురం రమేష్, జాతీయ జెండాను ఎగురవేశారు. ఆత్మకూరు పాత బస్టాండ్ సమీపంలో మాజీ సర్పంచ్ పర్వతగిరి రాజు, ఆత్మకూరు ముదిరాజ్ సంఘం భవనం ముందు మచ్చ పారిశ్రామిక సహకార సంఘం చైర్మన్ గుండెబోయిన బిక్షపతి జాతీయ జెండాలను ఎగురవేశారు. కొత్త బస్టాండ్ సమీపంలో బి ఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పాపని రవీందర్, జాతీయ జెండాను ఎగరవేశారు, అలాగే మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి జాతీయ జెండాను ఎగురవేసి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆత్మకూరు నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆవరణలో మండల అధ్యక్షులు సముద్రాల విజేందర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు ఈ సందర్భంగా పలువురు అధికారులు యువకులు నాయకులు కార్యకర్తలు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు స్వీట్లు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఎసిఎస్ చైర్మన్ ఏరు కొండ రవీందర్ గౌడ్, మాజీ ఎంపిటిసి కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు మాజీ సర్పంచ్ నాగళ్ళి సామిల్ పిఎసిఎస్ డైరెక్టర్ రేవూరి జయపాల్ రెడ్డి కడబోయిన రమేష్ బరుపట్ల కిరీటి ఇందిరమ్మ కమిటీ సభ్యులు బరుపట్ల యుగంధర్ టిఆర్ఎస్ నేతలు వైస్ ఎంపీపీ రేవూరి సుధాకర్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ నత్తి సుధాకర్ పాండవుల గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు..

# అందరికీ ప్రభుత్వ పథకాలు వర్తించేలా చూస్తాం

## - చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

## చిట్యాలపల్లిలో నాలుగు ప్రభుత్వ పథకాల అమలు ప్రారంభం

**కరీంనగర్ తెలంగాణ వీణ**

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తానని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డుల జారీ పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమం చొప్పదండి మండలం చిట్యాల పల్లి లో ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావం తర్వాత ఎన్నడూ లేని విధంగా ఒకేసారి నాలుగు పథకాలను ఈ ప్రభుత్వం అమలు చేస్తున్నదని అన్నారు. పది సంవత్సరాలుగా రేషన్ కార్డులకు నోచుకోని వారందరికీ కార్డులు అందజేస్తున్నామని తెలిపారు. చిట్యాలపల్లి గ్రామంలో 469 మందికి రైతు భరోసా ఇస్తున్నామని, 25 కుటుంబాలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి ఎంపికయ్యాయని తెలిపారు. 69 కుటుంబాలకు తెల్ల రేషన్ కార్డులు వచ్చాయని అన్నారు. 171 మంది ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్నారని, అధికారులు వాటిని పరిశీలించి మంజూరు చేస్తారని తెలిపారు. జాబితాలో ఎవరు పేరు లేకుండా మళ్లీ దరఖాస్తు ఇవ్వాలని, అర్హులైన అందరికీ న్యాయం చేస్తానని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికే మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, 500 కే వంట గ్యాస్ సిలిండర్ వంటి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేసిందని తెలిపారు. చివరి అర్హుల వరకు నాలుగు పథకాలు కూడా చేరుతాయని అన్నారు. అనంతరం నాలుగు ప్రభుత్వ పథకాలకు ఎంపికైన వారికి ఉత్తర్వులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, మండల ప్రత్యేక అధికారి వై. తిరుపతిరావు, తహసిల్దార్ నవీన్ కుమార్, ఎంపీడీవో వేణుగోపాలరావు, ఏపీఓ లక్ష్మి, ఎం ఏ ఓ వంశీకృష్ణ, పాల్గొన్నారు.

# విద్యానగర్ శ్రీ వాసవి మాత ఆర్యవైశ్య అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో పతాకావిష్కరణ.

**కరీంనగర్ తెలంగాణ వీణ:**

సంఘ అభివృద్ధికి ప్రతి ఒక్క సభ్యుడు తోడ్పడాలని ఎలాంటి భేద భావం లేకుండా తమ వంతు సహకారం అందించాలని శ్రీ వాసవి మాత ఆర్యవైశ్య అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో జరిగిన పతాకావిష్కరణ కార్యక్రమం అనంతరం జరిగిన సమావేశంలో సంఘ అధ్యక్షుడు గజవాడ ఆంజనేయులు కోరారు. వచ్చేనెల ఫిబ్రవరి మూడవ ఆదివారం 16 తారీకున జరిగే సంఘ సమావేశానికి సభ్యులు అందరూ హాజరై తమ అమూల్యమైన సలహాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గట్టు ఆనందం, కోశాధికారి గౌరిశెట్టి రమేష్, అదనపు కార్యదర్శి యాంసాని సతీష్, ముఖ్య సలహాదారు గంగాధర రామన్న, ఉపాధ్యక్షులు బుస వెంకటేశం , సంయుక్త కార్యదర్శులు కాచం సురేందర్ కొమురవెల్లి కోటేష్, బుస శ్రీనివాస్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు గజ్జల వెంకటేష్ , చామ ఆంజనేయులు మరియు నలుమాను సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ సేవలకు దక్కిన అరుదైన గౌరవం

## - ఉత్తమ అధికారులుగా ఎంపికై ఎమ్మెల్యే గండ్ర, కలెక్టర్ రాహుల్ శర్మ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందుకుంటున్న అధికారులు ఎస్ఐ బి అశోక్, సబ్ సెంటర్ డాక్టర్ సంధ్య, కార్యదర్శి అనూష, ఏఎల్ఎం మహిపాల్

**తెలంగాణ వీణ మొగుళ్లపల్లి:**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలో పలుశాఖల్లో..వివిధ హోదాల్లో పని చేస్తున్న అధికారులు ప్రజలకు ఉత్తమ సేవలు అందించడంతో వారిని గుర్తించిన ఉన్నతాధికారులు రిపబ్లిక్ డే జనవరి 26న జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవంలో భాగంగా వారిని ఘనంగా శాలువాలతో సత్కరించి ప్రశంసా పత్రాలను అందించారు. ఈ సందర్భంగా వృత్తి ధర్మంలో నిరంతరం 24 గంటల పాటు ప్రజాసేవలో నిమగ్నమైన ఎస్ఐ బి అశోక్, వేములపల్లి సబ్ సెంటర్ డాక్టర్ సంధ్య, బంగ్లాపల్లి పంచాయతీ సెక్రెటరీ అనూష, ఏఎల్ఎం మహిపాల్ లను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మలు ప్రశంసా పత్రాలను అందించి..వారిని శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడారు. ఎంతో కష్టపడి చదివి..ఉన్నతమైన స్థానంలో ఉండి..మంచి సహృదయంతో..నిస్వార్థంగా సేవ చేస్తూ..ప్రజల మనస్సును గెలుచుకున్న అధికారులు అరుదుగా ఉంటారని, వారే ఉన్నతమైన స్థానంలో నిలబడతారని ఎమ్మెల్యే గండ్ర, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ కొనియాడారు. ఈ సందర్భంగా ఉన్నతాధికారులుగా ఎంపికై అవార్డులను స్వీకరించిన ఉత్తమ అధికారులను మండలంలోని ప్రజాప్రతినిధులు, తోటి ఉద్యోగులు అభినందిస్తున్నారు.

తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేల్చడం..
జనరల్

# ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు,

**అంగరంగ వైభవంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు,**
**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్,**
**ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు,**
**అంగరంగ వైభవంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు,**
**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్,**
**పోలీసుల గౌరవ వందనం**
**అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు,**

**నాగర్ కర్నూల్ జనవరి 25,**

**తెలంగాణ వీణ**

జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, ,స్థానిక శాసనసభ్యులు కూచికుళ్ళ డాక్టర్ రాజేష్ రెడ్డి, గణతంత్ర దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.నాగర్ కర్నూల్ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ఎంతో ముందంజలో ఉందని మరింత ముందుకు తీసుకెళ్ళేందుకు అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయం, సహకారం ఎంతో అవసరమని జిల్లా కలెక్టర్ అన్నారు. ఆదివారం నాగర్ కర్నూల్ పట్టణంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఉదయం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం గత సంవత్సర కాలంగా జిల్లా వ్యాప్తంగా చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను తెలియజేశారు. జిల్లాను అన్ని రంగాల్లో మరింత ముందుకు తీసుకెళ్ళి అభివృద్ధిలో ముందుంచేందుకు కృషి చేయాలని అధికారులను కోరారు. గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జిల్లాలోని ఆయా పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో స్వాతంత్ర్య సమరయోధులను కలెక్టర్ శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు.

గణతంత్ర దినోత్సవం %-% జిల్లా కలెక్టర్ సందేశం, 76వ గణతంత్ర దినోత్సవ వేడుకకు విచ్చేసిన ప్రజా ప్రతినిధులకు, ఇతర ప్రముఖులకు, జిల్లా అధికారులకు, అనధికారులకు, పత్రికా విలేఖరులకు, ఎలక్ట్రానిక్ మీడియా సిబ్బందికి మరియు జిల్లా ప్రజలకు ఈ సందర్భంగా గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు.

ఎందరో త్యాగధనుల పోరాట ఫలితంగా 1947 ఆగస్టు 15 న బ్రిటిష్ పాలన నుంచి విముక్తమై భారతదేశం స్వతంత్ర దేశంగా ఏర్పడింది. కాని భారతదేశ పౌరులందరిని ఒక ప్రజాస్వామ్య వ్యవస్థలో నడిపించడానికి, స్వాతంత్ర్య పోరాట ఆశయాలను నెరవేర్చడానికి భారత ప్రభుత్వానికి రాజ్యాంగం లేనందున 1935 భారత ప్రభుత్వ చట్టం ఆధారంగా పాలన కొనసాగింది.

దేశ రాజ్యాంగాన్ని రూపొందించుటకు 1947 ఆగస్టు 28 న రాజ్యాంగ నిర్మాణ కమిటీ ఏర్పాటు చేయటమైనది. ఈ కమిటీ అధ్యక్షునిగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బాధ్యతలు చేపట్టారు. దాదాపు రెండు సంవత్సరాల పాటు 308 మంది సభ్యులు విపులంగా చర్చించి, సవరణలు చేసి భారత రాజ్యాంగాన్ని తయారు చేశారు. దానిని ఇంగ్లీష్ మరియు హిందీ భాషలలో చేతి వ్రాతతో వ్రాసి అతి పెద్ద ప్రజాస్వామ్య రాజ్యాంగాన్ని రూపొందించడం జరిగింది.

భారత స్వాతంత్ర పోరాటానికి నాయకత్వం వహించిన "భారత జాతీయ కాంగ్రెస్" 1930 లో "పూర్ణ రాజ్య" కోసం ప్రకటన చేసి జనవరి 26 ను పూర్ణ స్వరాజ్య జయంతి దినోత్సవం జరుపాలి అని జాతికి పిలుపు ఇచ్చింది కావున ఆ తేదికి ఉన్న ప్రాముఖ్యం తోటి ఆ తేది నుండి భారత రాజ్యాంగం అమలు లోకి తీసుక రావలెనని నిశ్చయించనైనది. ఆ నాటి నుండి అనగా జనవరి 26, 1950 నుంచి బ్రిటీష్ కాలం నాటి భారత ప్రభుత్వ చట్టం-1935 రద్దయ్యింది. భారతదేశం సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా అవతరించింది. ఈ రోజు నుండి భారత ప్రజలందరూ సంపూర్ణ స్వేచ్ఛను, సమానత్వాన్ని, లౌకికత్వాన్ని, న్యాయాన్ని పూర్తి స్థాయిలో ఒక హక్కుగా పొందడం జరిగింది. అలాగే ప్రతి పౌరుడు దేశ సేవకు, దేశాభివృద్ధికి పాటుపడేలా భాధ్యతలను కల్పించడం జరిగింది.

సమాజంలోని అన్ని వర్గాలకు స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు దక్కాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే కార్యాచరణలో భాగంగా 6 గ్యారంటీలను అమలు చేయాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీలను అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కంకణం కట్టుకుంది. నేటి ప్రజా ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రత్యేక దృష్టి సారించింది. ప్రభుత్వ అధికారులను రాష్ట్రంలోని ప్రతి పల్లెకు, ప్రతి బస్తీకి పంపించి గ్రామ సభలు నిర్వహించి, సంక్షేమ పథకాలకు అర్హులైన వారందరూ దరఖాస్తులు చేసుకోవాలని ప్రజల నుంచి అర్జీలను స్వీకరిస్తున్నది.

రైతు భరోసా : ఈ పథకం క్రింద జిల్లాలో 3 లక్షల 22 వేల మంది రైతులకు 7 లక్షల 39 వేల ఎకరాలకు గాను ఎకరాకు 6 వేల చొప్పున 444 కోట్ల రూపాయలను రైతుల ఖాతాలలో ఈ రోజు (జనవరి 26) నుండి జమ చేయబడుతుంది.

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకము : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకములో 2023-24 సంవత్సరములో 20 రోజుల కంటే ఎక్కువ పని దినాలు కలిగి వుండి భూమి లేని కుటుంబానికి "ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకము" ద్వారా సంవత్సరానికి 12 వేల రూపాయలను అందించడానికి లబ్దిదారులను గుర్తించడము జరుగుతుంది.

కొత్త రేషన్ కార్డులు : కులగణనలో వచ్చిన 16 వేల 6 దరఖాస్తులను పరిశీలించి గ్రామ సభలో ఆమోదించుకొని కొత్త రేషన్ కార్డులు ఇవ్వడమైనది మరియు 26 వేల 814 కుటుంబ సభ్యులను పాత కార్డులలో అదనంగా చేర్చడం జరిగింది. మరియు ప్రజాపాలన, గ్రామ సభ, ప్రజాపాలన సేవా కేంద్రాలలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులకు రేషన్ కార్డులు ఇవ్వడం జరుగుతుంది.

జిల్లాలో రేషన్ దుకాణాల ద్వారా ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున 2 లక్షల 37 వేల 800 కార్డులలో 7 లక్షల 49 వేల 761 కుటుంబ సభ్యులకు ప్రతి నెలకు 4 వేల 819 టన్నుల బియ్యం పంపిణీ చేస్తున్నాము.

ఇందిరమ్మ ఇండ్లు : మార్చి 11 న రాష్ట్ర ప్రభుత్వం శ్రీరామ క్షేత్రం భద్రాచలం నుంచి ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభించింది. 22 వేల 500 కోట్ల రూపాయలతో 4 లక్షల 50 వేల ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. నియోజకవర్గానికి 3 వేల 500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసింది.

నిరుపేదలకు ఇండ్లు కట్టుకునేందుకు ప్రజాపాలన ద్వారా 2 లక్షల 33 వేల 124 దరఖాస్తులను స్వీకరించి ఇందిరమ్మ పోర్టల్ నందు నమోదు చేయడమైనది. ఇవి కాక గ్రామ సభలో, ప్రజాపాలన సేవా కేంద్రాలలో దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుంది.

మహాలక్ష్మి పథకం: రాష్ట్ర ప్రభుత్వం అధికారం చేపట్టిన 48 గంటల్లోనే మహాలక్ష్మి పథకాన్ని అమలు చేసింది. ఇందులో భాగంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించింది. మన జిల్లాలో ఇప్పటికే దాదాపు 4 కోట్ల 26 లక్షల మంది మహిళలు ఈ పథకాన్ని వినియోగించుకున్నారు. ప్రయాణ ఛార్జీల భారం తగ్గిపోవటంతో దాదాపు 192 కోట్ల 46 లక్షల రూపాయలు మహిళలు ఆదా చేసుకున్నట్లయింది.

మహాలక్ష్మి పథకంలో భాగంగా 500



రూపాయలకు గ్యాస్ సిలిండర్ పంపిణీ చేసే పథకం ద్వారా 1 లక్ష 16 వేల వినియోగదారులు లబ్ది పొందుతున్నారు.

గృహ జ్యోతి : అర్హులైన పేద కుటుంబాలకు ఉచిత గృహ విద్యుత్తును అందించే గృహ జ్యోతి పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించింది. జిల్లాలో 200 యూనిట్లలోపు విద్యుత్తు వాడే 1 లక్ష 5 వేల 391 గృహ వినియోగదారులందరికి జీరో బిల్లులు జారి చేయడమైనది.

రాజీవ్ ఆరోగ్య శ్రీ : ప్రభుత్వం ఆరోగ్య శ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచింది. మన జిల్లాలో డిసెంబర్ 9, 2023 తేది నుంచి ఇప్పటి వరకు 18 వేల 234 మంది ఆరోగ్య శ్రీ క్రింద వైద్య సేవలను అందుకున్నారు. దాదాపు 41 కోట్ల 20 లక్షల రూపాయల మేరకు ప్రభుత్వం వైద్య సేవలకు ఖర్చు చేసింది.

తెలంగాణ రైతులు దేశానికే ఆదర్శంగా ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త ప్రణాళికలను రూపొందిస్తోంది. రైతుల సంక్షేమానికి, వ్యవసాయ పురోగతికి అవసరమైన కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తున్నది. రైతు భరోసా, రైతుల రుణమాఫీ పథకాల అమలుతో పాటు వ్యవసాయ కమీషన్ ఏర్పాటు చేయడమైనది. రైతు రుణ మాఫీ క్రింద రెండు లక్షలలోపు రుణాలు ఉన్న 1 లక్ష 9 వేల 206 మంది రైతులకు 920 కోట్ల 63 లక్షల రూపాయలను రుణమాఫీ చేయటం జరిగినది. రైతు బీమా క్రింద నేటివరకు జిల్లాలో 6 వేల 464 మంది రైతుల నామినీలకు ఒక్కొక్కరికి 5 లక్షల చొప్పున మొత్తం 323 కోట్ల 20 లక్షల రూపాయలను వారి బ్యాంకు ఖాతాలలో జమ చేయడమైనది.

మార్కెటింగ్ శాఖ ద్వారా జిల్లాలో కనీస మద్దతు ధర అములుకై 2024-25 వానాకాలం సీజన్ లో 255 వరి కొనుగోలు



కేంద్రాలు ఏర్పాటు చేసి 16 వేల 382 రైతుల నుండి 90 వేల 390 టన్నుల వరిని కొనుగోలు చేయడము జరిగింది మరియు %జజ×% ద్వారా 17 పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి 40 వేల 69 రైతుల నుండి 1 లక్ష 10 వేల 808 టన్నుల పత్తి కొనుగోలు చేయడము జరిగింది.

సమీకృత ఉద్యాన అభివృద్ధి మిషన్ పథకము క్రింద 2024-25 ఆర్థిక సంవత్సరంలో 827.50 ఎకరాలకు గాను 72 లక్షల 15 వేల రూపాయల ఆర్థిక వ్యయంతో 557 మంది లబ్ధిదారులకు పథకము అమలు చేయడం జరుగుచున్నది.

2024-25 సం.నికి 486 మంది రైతులు 1 వేయి 31 ఎకరాల ఆయిల్ పామ్ తోటలను సాగుచేయుటకు గాను ఎకరాకు 4 వేల 200 రూపాయల ప్రోత్సాహకం ఇవ్వడం జరిగింది.

"కళ్యాణలక్ష్మి పథకం" క్రింద 2024-25 సంవత్సరానికి 1 వేయి 712 మంది లబ్దిదారులకు 17 కోట్ల 14 లక్షల రూపాయలు మంజూరు చేయడమైనది.

"షాదీ ముబారక్ పథకం" క్రింద 2024-25 సంవత్సరానికి 177 మంది లబ్దిదారులకు 1 కోటి 77 లక్షల రూపాయలు మంజూరు చేయడమైనది.

రాష్ట్ర ప్రభుత్వం వినూత్నంగా ప్రవేశ పెట్టిన "స్వచ్ఛదనం-పచ్చదనం" కార్యక్రమం క్రింద జిల్లాలోని అన్ని గ్రామాలు, పట్టణాలలో వీధులు, ప్రభుత్వ సంస్థలు, పాఠశాలలు, అంగన్వాడీలు, హాస్టల్ లు, హాస్పిటల్స్ ను శుభ్రపరచడం జరిగింది.

జిల్లాలో 12 క్రొత్త గ్రామ పంచాయతీల ఏర్పాటుకు ప్రతిపాదనలు ప్రభుత్వానికి సమర్పించడమైనది. జిల్లాకు 2024-25 సం. నకు %ాఖీజ% నిధులు 6 కోట్ల 16 లక్షల 55 వేల రూపాయలు విడుదల కాబడినవి. జిల్లాలో రోడ్లు మరియు భవనముల శాఖ ద్వార 2024-25 సంవత్సరము గాను రోడ్ల అభివృద్ధికి 180 కోట్ల రూపాయలు మంజురయినవి.

2024-25 ఆర్థిక సంవత్సరానికి ఎస్.సి. పారిశ్రామిక వేత్తలకు 4 కోట్ల 17 లక్షలు, ఎస్.టి. పారిశ్రామిక వేత్తలకు 10 కోట్లు మరియు వికలాంగ పారిశ్రామిక వేత్తలకు 11 లక్షల రూపాయల పెట్టుబడి రాయితీ ఇవ్వడం జరిగింది. ప్రధాన మంత్రి ఉపాధి కల్పన పథకం (%ూవీజు+ూ%) క్రింద 2024-25 సంవత్సరానికి 64 సూక్ష్మ పరిశ్రమలు స్థాపించుటకు 2 కోట్ల 27 లక్షల రూపాయల బ్యాంకు ఋణము మంజూరు చేయడమైనది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి గనుల కౌలు దారుల నుండి సీనరేజ్ క్రింద 93 కోట్ల 27 లక్షల రూపాయలు వసూలు చేయడం జరిగింది. "రాష్ట్ర స్థాయి చీఫ్ మినిస్టర్ కప్-2024" పోటీలలో మన జిల్లా 1 బంగారు పథకంతో మొత్తం 10 పథకాలు గెలుపొందడం జరిగింది. అబ్కారి శాఖా ద్వారా జిల్లాలోని అన్ని స్టేషన్ల పరిధి లో డ్రగ్స్ వాడకం వలన కలిగే దుష్పరిణామాలపై అవగాహన సదస్సులు నిర్వహించనైనది. జిల్లాలో 50 గీత కార్మికులకు "కాటమయ్య రక్ష" కిట్లను అందచేయడం జరిగింది.

మన జిల్లాను అభివృద్ధి పథములో ఉంచడానికిగాను, పని చేస్తున్న ప్రభుత్వ యంత్రాంగానికి, దశ దిశ నిర్దేశిస్తున్న గౌరవ జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులకు, గౌరవ జిల్లా మంత్రివర్యులకు, గౌరవ పార్లమెంట్ సభ్యులకు, గౌరవ వైస్ ఛైర్మన్, ప్లానింగ్ బోర్డ్, గౌరవ శాసన మండలి సభ్యులకు మరియు గౌరవ శాసన సభ్యులకు, అభివృద్ధి కార్యక్రమాలలో పూర్తి సహకారము అందిస్తున్న సమస్త ప్రజా ప్రతినిధులకు, ప్రజలకు మరియు ఎంతో శ్రమించి అన్ని కార్యక్రమాలను జయప్రదం చేస్తున్న జిల్లా %్యూ% గారికి మరియు జిల్లా అధికారులకు వారి సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

ప్రభుత్వ పథకాల గురించి ప్రజలలో అవగాహన కలిగిస్తూ జిల్లా అభివృద్ధికి పాటు పడుతున్న పత్రికా ప్రతినిధులకు, మీడియా ప్రతినిధులకు మరియు జిల్లా ప్రజానీకానికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

# ఇందిరమ్మ రాజ్యంలో అన్ని వర్గాలకు మేలు..

**ఇచ్చిన హామీలు నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం.**
**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రంగినేని శ్రీనివాస్ రావు**

**నాగర్ కర్నూల్ జనవరి 26**

**తెలంగాణ వీణ**

పేదరికాన్ని నిర్మూలిస్తూ అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ప్రజా పాలన సాగుతున్నదని. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రంగినేని శ్రీనివాస్ రావు అన్నారు.లింగాల మండల పరిధిలోని అవుసలికుంట గ్రామంలో ప్రజా పాలన లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.

ముఖ్యఅతిథిలు గా పాల్గొని కార్యక్రమంలో శ్రీనివాస్ రావు మాట్లాడుతూ.ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటా సౌభాగ్యాన్ని అందించాలని సంకల్పంతోనే రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు పరుచుతున్నదని అన్నారు.అన్ని వర్గాలకు మేలు చేకూర్చే విధంగా నల్లమల ముద్దుబిడ్డ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గణతంత్ర దినోత్సవం నాడు రైతు భరోసా, రైతు ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు ఏకకాలంలో నాలుగు పథకాలను ప్రారంభించారని అన్నారు.ప్రజా పాలనలో భాగంగా ఇచ్చిన ఆరు గ్యారంటీలలో ఐదు ఇప్పటికే నెరవేరాయన్నారు.ప్రజా సంక్షేమంలో భాగంగా అర్హులైన అందరికీ లబ్ధి చేకూరేలా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.అచ్చంపేట శాసనసభ్యులు డా. చిక్కుడు వంశీకృష్ణ ప్రత్యేక చొరవ తీసుకుంటూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా అమలు పరుస్తున్న సంక్షేమ పథకాల అమలుకు పైలెట్ ప్రాజెక్టుగా మండలంలోని అవుసలికుంట గ్రామాన్ని ఎంపిక చేసినట్లు తెలిపారు.పైలెట్ ప్రాజెక్టు కింద అర్హులైన ప్రతి ఒక్కరికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలుపరుస్తున్న 4 సంక్షేమ పథకాలను అవుసలికుంట గ్రామంలో 100శాతం ప్రజా పాలన సంక్షేమ పథకాలు పూర్తి చేయడం జరుగుతుందని, ఎవరు ఆందోళన



చెందాల్సిన అవసరం లేదని ,అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం నుండి లబ్ధి చేకూరుస్తుందని తెలిపారు.ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ సహకారంతో మండల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల ప్రత్యేక అధికారి సీతారాం నాయక్, తాసిల్దార్ పాండు నాయక్ ,ఎంపీడీవో చంద్రశేఖర్, వ్యవసాయ అధికారి అనిల్ ,ఉపాధి హామీ పథకం ఏపీవో ఇమామ్ అలీ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగేశ్వరరావు, ఏకలవ్య గ్లోబల్ రాష్ట్ర అధ్యక్షులు ఉల్లంగొండ్ల రాజు,మార్కెట్ డైరెక్టర్ ముక్తార్,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివ, రాయవరం మాజీ సర్పంచ్ మల్లయ్య, తిరుపతయ్య, మూడవ వెంకటేష్, కురువ శ్రీశైలం, తిప్పరాజు రవి, సలేశ్వరం,శశిధర్, చిత్రా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సర్వారం పాఠశాల లో గణతంత్ర దినోత్సవం

**తెలంగాణ వీణ గరిడేపల్లి మండల ప్రతినిధి జనవరి 26:**

గణతంత్ర దినోత్సవ%శీ% పురస్కరించుకొని యంపియుపిఎస్ సర్వారం పాఠశాల యందు గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమున కు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మేకల రాజా రావు , ఉపాధ్యాయులు మాధవరపు గోవిందు , కీత వెంకటేశ్వర్లు ,బేతు సైదులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమునకు పాఠశాల అమ్మ ఆదర్శ కమిటి చైర్మన్ సిద్దె%శీ% త్రివేణి ,సర్వారం గ్రామ ప్రత్యేక అధికారి కీత కళ్యాణ్ ,కార్యదర్శి %ఎ%. నాగరాజు ,గ్రామ మాజీ సర్పంచ్ లు కర్నాటి నాగిరెడ్డి ,సాముల వెంకటరెడ్డి ,కందుల బాల్ రెడ్డి ,మాజీ ఎంపీటీసీ బారెడ్డి శ్రీనివాసరెడ్డి ,మైల సీతయ్య,సోమిరెడ్డి రాంరెడ్డి,ఇతర గ్రామ నాయకులు, పెద్దలు, యువకులు పాల్గొన్నారు.





ఈ కార్యక్రమం లో ఆటలు, పాటలు, డ్యాన్స్, డ్రాయింగ్, ముగ్గుల పోటీలలో పాల్గొని, విజేతలు ఐన విద్యార్థిని విద్యార్థుల కు శ్రీ మంతుల సర్వారం గ్రూప్ తరుపున రుద్ర పంగు మని బాబు, సాముల సైదిరెడ్డి, దొంతగాని మట్టపల్లి, పాలూరి రాజయ్య, పగిడి బాలకోటేశ్వరరావు, బుడిగే రమేష్, ఆవుల మహేష్, భూపతి శ్రీనివాస్ బహుమతులను అందజేయటం జరిగింది.

# ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**తెలంగాణ వీణ గరిడేపల్లి మండల ప్రతినిధి జనవరి 26:**

గరిడేపల్లి మండల కేంద్రంలో జై భీమ్ షెడ్యూల్ క్యాస్ట్ డెవలప్మెంట్ కమిటీ అధ్యక్షులు కొత్తపల్లి రవి ఆధ్వర్యంలో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది. కొత్తపల్లి రవి మాట్లాడుతూ భారతదేశ%శీ% ప్రతిపౌరుడుకి ఆర్థిక,రాజకీయ,సామాజిక అంశాలలో సమన్యాయం కలిగిస్తూ ఉండడమే నిజమైన గణతంత్ర%శీ% అని, దేశ ప్రథమ పౌరుడు అయిన రాష్ట్రపతి దగ్గర నుండి గ్రామ ప్రథమ పౌరుడు అయిన సర్పంచి వరకు కూడా పాలన నడిపించేది భారత రాజ్యాంగమే అని ఎవరైనా రాజ్యాంగానికి కట్టుబడి చట్టానికి లోబడి ఉండాలని అందువలన భారతదేశాన్ని గణతంత్ర దేశమని పిలుస్తారని చెప్పడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాతంగి సంజీవ, మచ్చ పాపులు, నకిరేకంటి రవి, మాతంగి గోపి బాబు, వెంకట్ ,ఆలంపల్లి శేఖర్, పిట్ట శ్రీను, నందిపాటి రవి,పిట్ట నాగరాజు,వెంకటేష్, రాజు, చిట్టి,వీరేంద్ర,వీరబాబు, బచ్చలకూరి రాంబాబు , సతీష్, మాచర్ల నాగార్జున, బచ్చలకూరి నాగార్జున, మచ్చ గురేష్, విష్ణు, బంటి, సజ్జన్ అభిషే మొదలైన వారు పాల్గొన్నారు.

# నల్లమల్ల అడవి అప్పాపూర్ లో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**నాగర్ కర్నూల్ జనవరి 26 తెలంగాణ వీణ**

అచ్చంపేట నియోజకవర్గం లోని నల్లమల్ల అడవి ప్రాంతంలో అప్పాపూర్ పేటలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పంచాయితీ కార్యదర్శి జయపాల్. జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం అప్పాపూర్ పేట లో ఉన్నటువంటి గిరిజనులతో మాట్లాడారు. ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని వారు సూచించారు. మన పెంటలో ఉన్నటువంటి సమస్యలు పరిష్కారం కోసం అందరూ కలిసికట్టుగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాల గురువయ్య. గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలు

**తెలంగాణ వీణ గరిడేపల్లి మండల ప్రతినిధి జనవరి 25:**

గరిడేపల్లి మండలం కట్టవారిగూడెం ప్రాథమిక పాఠశాలలో చదువుకునే విద్యార్థినీ విద్యార్థులకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థిని విద్యార్థులకు బాక్సులు, మెడల్స్ బహూకరించిన కట్టవారిగూడెం గ్రామ కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు పట్టేటి సుధాకర్, మల్లేపల్లి అంజయ్య, ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉపసర్పంచ్ గందె ఉపేందర్ రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బెక్కం విజయలక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయురాలు యన్ సంధ్య, పలువురు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med
Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written